TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

శుక్రవారం జనవరి 23, 2026 | సంపుటి :01 | సంచిక :08 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




'టీమ్ ఇండియా' అని పిలవొద్దంటూ పిటిషన్:

## సుప్రీంకోర్టు ఆగ్రహం



2లో

## ఇండిగోకు 'డిసెంబర్' దెబ్బ..
## లాభంలో 78 శాతం క్షీణత



2లో

## మూడు రోజుల నష్టాలకు బ్రేక్..
## రాణించిన సూచీలు



2లో

# వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీతో సీఎం రేవంత్ భేటీ



దావోస్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరెమీ జర్గెన్స్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్‌లో ఔజుఖీ ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని కోరారు. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఎకనామిక్ ఫోరం బృందం ఆయనకు తెలిపింది. సీ4ఐఆర్ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యలను రేవంత్ వివరించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.

# 'చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్'..

## స్టడీ చేస్తున్నాం: మంత్రి నారా లోకేశ్



- ఆస్ట్రేలియా తరహా నిర్ణయం: ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలపై ఉన్న సోషల్ మీడియా నిషేధాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయడంపై ప్రభుత్వం పరిశీలిస్తోంది.
- కంటెంట్ అవగాహన: చిన్న పిల్లలు సోషల్ మీడియాలో చూసే కంటెంట్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేరని, అందుకే ఒక వయస్సు పరిమితి అవసరమని లోకేశ్ అభిప్రాయపడ్డారు.
- చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్: దీని కోసం బలమైన చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నట్లు వెల్లడించారు.

దావోస్: ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడంపై అక్కడి ప్రభుత్వం డిసెంబరు నుంచి నిషేధం విధించింది. ఇలాంటి సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేసేందుకు పరిశీలిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బృందం దావోస్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. దావోస్‌లో బ్లూమ్‌బర్గ్‌తో లోకేశ్ ప్రత్యేకంగా మాట్లాడారు. "ఒక నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ ఉన్న యువకులు అలాంటి ప్లాట్‌ఫామ్‌లలో ఉండకూడదు. ఎందుకంటే వారు బహిర్గతం చేసే కంటెంట్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేరు. అందువల్ల, బలమైన, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అవసరం కావచ్చు. ఆ దిశగా మేం ఆలోచిస్తున్నాం" అని లోకేశ్ వెల్లడించారు.

సీఎం రేవంత్‌తో లోకేశ్ భేటీ

దావోస్ పర్యటనలోనే ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నారా లోకేశ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. "రెండు రాష్ట్రాల్లోని విద్యా సంస్కరణలు, ఐటీ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధిపై నిర్మాణాత్మక చర్చలు జరిపాం. పరస్పర సహాయ సహకారాలతో దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు అత్యంత వేగంగా వృద్ధి చెందుతాయని విశ్వసిస్తున్నా. వేర్వేరు రాష్ట్రాలుగా పెట్టుబడుల కోసం పోటీ పడినా.. కలిసి కట్టుగా దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం" అని లోకేశ్ తెలిపారు.

## తిరుమలలో 'రథసప్తమి'..

### 14 రకాల వంటకాలతో భక్తులకు అన్నప్రసాదాలు: బీఆర్ నాయుడు



తిరుమల: తిరుమల శ్రీవారి సన్నిధిలో ఈనెల 25న రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్ బి.ఆర్.నాయుడు తెలిపారు.

2లో

## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దావోస్ పర్యటనపై దుష్ప్రచారం తగదు: రవినాయుడు




తిరుపతి: ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ దావోస్ పర్యటనపై వైకాపా శ్రేణులు దుష్ప్రచారం చేయడం దారుణమని శాప్ ఛైర్మన్ రవి నాయుడు అన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియం, గ్రీన్ హైడ్రోజన్, ఏఐ, క్వాంటం కంప్యూటర్లు, బయోటెక్ వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించి, రాష్ట్రాభివృద్ధి చేయడమే చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. గుడివాడ అమర్నాథ్ ఐటీ మంత్రిగా రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేకపోయారని విమర్శించారు. చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ పరిశ్రమలను తీసుకొచ్చి అభివృద్ధికి బీజం వేశారని కొనియాడారు. వైఎస్ జగన్ పాలనలో హత్యా రాజకీయాలు, విధ్వంసాలు, అరెస్టులు, బెదిరింపులు, దోపిడీలకు మాత్రమే జరిగాయని విమర్శించారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రం నుంచి వెనక్కి వెళ్లిపోయాయని తెలిపారు. 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం 5. 13 లక్షల ఉద్యోగాలు కల్పించిందని రవినాయుడు గుర్తు చేశారు.

## జగన్ పొర్లు దండాలయాత్ర చేసినా ప్రజలు నమ్మరు: ఎమ్మెల్సీ పంచుమర్తి



అమరావతి: జగన్ పాదయాత్ర కాదు.. పొర్లు దండాల యాత్ర చేసినా ప్రజలు నమ్మరని తెదేపా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. నాటి వైకాపా అరాచక పాలనను తలచుకుంటేనే ప్రజలు వణికిపోతున్నారని చెప్పారు. "అధికారంలో ఉన్న ఐదేళ్లూ వైకాపా నేతలు రాష్ట్రాన్ని రాబంధుల్లా పీక్కుతిన్నారు. అప్పుడు ఇచ్చిన హామీలు అమలుచేయని జగన్.. ప్రజల్లోకి ఎలా వెళ్తారు. రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి సుస్థిరపాలనను ప్రజలు కోరుకుంటున్నారు" అని అనురాధ అన్నారు.

# మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయట్లేదని ప్రమాణం చేసి చెబుతారా?: కేటీఆర్



సిరిసిల్ల: కాళేశ్వరం స్కామ్, ఫోన్ ట్యాపింగ్ అంటూ డ్రామాలు ఆడుతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. సిరిసిల్లలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. "సీఎం బావమరిది బొగ్గు స్కామ్‌ను హరీశ్‌రావు బయటపెట్టారు. ఉదయం కుంభకోణం బయటపెడితే సాయంత్రానికి నోటీసులు వచ్చాయి. రేవంత్‌రెడ్డి సిట్ అంటే... సిట్, స్టాండ్. సిట్ విచారణ సీరియల్ లా మారింది. ఆర్ఆర్ ట్యాక్స్, బొగ్గు కుంభకోణంపై మాత్రం సిట్ ఉండదు. ఏదో రూపంలో ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు.

పేజీ 2లో

డ్రామాలు: కాళేశ్వరం స్కామ్, ఫోన్ ట్యాపింగ్ అనేవి ప్రజల దృష్టిని మళ్లించడానికి ఆడుతున్న డ్రామాలు అని కేటీఆర్ విమర్శించారు.

బొగ్గు కుంభకోణం: సీఎం బావమరిదికి సంబంధించిన బొగ్గు స్కామ్‌ను హరీశ్ రావు బయటపెట్టిన కొద్దిసేపటికే నోటీసులు రావడంపై ఆయన మండిపడ్డారు.

# సంపాదకీయం

## ఈ గొడవ స్త్రీల దుస్తుల గురించి కాదు

ఇటీవల ఇద్దరు తెలుగు సినిమా హీరోయిన్లు షాపింగ్ మాల్స్‌కు వెళ్ళినప్పుడు చుట్టూ వున్న మగాళ్లు వారిని బహిరంగంగా వేధించారు. ఆ మగాళ్ల ముఖాలు స్పష్టంగా కన్పిస్తున్నప్పటికీ పోలీసులు వారి మీద ఏ కేసులూ పెట్టలేదు. అనుమతి లేకుండా ఆడవాళ్ళ శరీరాన్ని ముట్టుకోవటానికి ప్రయత్నించటం, తాకటం, బట్టలు లాగటం, లైంగిక వేధింపుల కిందకు వస్తాయని వారికి తెలియంది కాదు. ఆయా ఆడవాళ్లు ఎందుకు ఫిర్యాదు చెయ్యలేదు అనటానికి ఇవెక్కడో రహస్యంగా జరిగినవి కూడా కాదు. ఈ సంఘటనలను కేవలం సెలెబ్రిటీ సంస్కృతిలో భాగమని కొట్టిపడెయ్యలేం. హెూలీ పండుగప్పుడు ఉత్తర భారతదేశంలో, కొత్త సంవత్సర వేడుకలప్పుడు బెంగళూరులో, గోవాలో ఇలా బహిరంగ వేధింపులు జరుగుతాయని వార్తల్లో వింటూనే వున్నాం. దీనికున్న చారిత్రక సాంస్కృతిక కారణాలు లోతయినవే బహిరంగ స్థలాల్లో తమ కుటుంబ మగవాళ్ళతో కాకుండా తమంతట తాము స్వేచ్ఛగా తిరిగే ఆడవాళ్ళను భారతీయ మగస్వామ్యం 'అందరికీ చెందిన ఆడవాళ్ళు'గా పరిగణిస్తుంది. తరతరాలుగా భూస్వామ్య సంస్కృతిలో అధికార కులాల మగవాళ్ళు శ్రామిక వర్గ-- కుల స్త్రీలను హక్కుగా వాడుకున్న అలవాటు వల్ల, ఇంటికి బందీ అయ్యి ఉండకుండా బయట తిరిగి, పనిచేసే ఆడవాళ్ళందరినీ తక్కువ చూపు చూసే అలవాటు బలంగా వేళ్ళూనుకుని వుంది. ఆ చూపు ఆడవాళ్ళను 'మర్యాదస్థులు' 'అమర్యాదస్థులు' అని విభజిస్తుంది. ఈ కనిపించని గీతకు సరయిన వైపు ఉండటానికి, అంటే తమను తాము మర్యాదస్థులని నిరూపించుకోవటానికి, ఈ దేశంలో ప్రతి మహిళా, నాతో సహా, తన శరీరాన్ని, ఆహార్యాన్ని, నడకను, నడవడికను ఎప్పటికప్పుడు పోలీసింగ్ చేసుకుంటూ ఉంటుంది. నటీమణుల వేధింపుల విషయంలో ఇంకొక పార్శ్వం కూడా వుంది. ఒక శతాబ్దం క్రితం వరకూ, తీరికగా కళను అభ్యసించి, వాటిలో నైపుణ్యం తెచ్చుకున్న ఆడవాళ్ళందర్నీ కొన్ని ప్రత్యేక సమూహాల కింద పరిగణించేవారు. తవాయిఫ్, దేవదాసీ, కళావంతులు, భోగంవాళ్ళు-- అని వివిధ పేర్లున్న ఈ సమూహాల స్త్రీలు నృత్యం, సంగీతం, ఇతర కళల్లో ఆరితేరి జమీందార్లు, రాజులు, జాగీర్దార్లు, ఇతర వ్యాపారస్థులను అలరించి, ప్రతిఫలంగా ఆస్తిని పొంది, స్వతంత్రంగా బతికేవాళ్ళు. రాచరిక--భూస్వామ్య పితృస్వామ్యంలో వీరికొక స్థానం ఉండేది. అన్ని రకాల నృత్యాలు, సంగీతాలను శతాబ్దాలపాటు కాపాడింది ఈ సమూహాల స్త్రీలే. హిందీ సినిమాల నుంచి తమిళ, తెలుగు సినిమాలలోకి మొదట ప్రవేశించిన నటీమణులలో అనేకమందికి ఈ కళా సమూహాల నుంచి వచ్చిన నేపథ్యం ఉంది.అయితే, ఇలా కుటుంబాల బయట స్వతంత్ర స్త్రీలు ఉండటం బ్రిటిష్ మగస్వామ్యానికి నచ్చక 19వ శతాబ్దపు రెండవ భాగంలో కొత్త చట్టాలు తీసుకొచ్చి, వీళ్ళపై అమర్యాదస్థులు అని ముద్ర వేసి, వాళ్ళ ఆస్తిని, భూమిని లాగేసుకుని, వారిని అందరికీ శరీరాన్ని అమ్ముకునే స్త్రీలుగా దిగజార్చింది. ఈ మార్పులో అప్పటికి రూపుదిద్దుకుంటున్న భారతీయ మధ్యతరగతి మగస్వామ్యం కూడా అత్యుత్సాహంగా పాల్గొంది. జాతీయోద్యమం సమయంలో బ్రిటిష్ విక్టోరియన్ భావజాలాన్ని తమదిగా చేసుకున్న మధ్యతరగతి మగస్వామ్యం బలపడింది. అది ఇటువంటి 'అమర్యాద కరమైన' సమూహాల స్త్రీల నుంచి సంగీతాన్ని, నృత్యాన్ని ఉద్ధరించే కార్యక్రమం చేపట్టింది. వీరేశలింగం వంటి మొదటితరం మగ సంఘసంస్కర్తలు ఈ చర్యలకు మద్దతు ఇచ్చారు. ఈ మధ్యతరగతివారు తమ కుటుంబాల స్త్రీలకు కొంత సంగీతాన్ని, నృత్యాన్ని నేర్పించటంతో మొదలుపెట్టి, ఆ కళారూపాల నుంచి శృంగార సంబంధిత పార్శ్వాలన్నింటినీ 'అశ్లీలం' పేరుతో తీసిపడేసి, దైవభక్తికి ముడేసి, వాటిని 'శాస్త్రీయ' కళలుగా మార్చారు. ఆ క్రమంలోనే సదిర్ నుంచి భరతనాట్యం రూపొందింది. ఇక వీరు అమర్యాదకరమని ముద్ర వేసిన అసలైన కళా సమూహాలు సెక్స్ వర్క్ లేదా సాధారణ రికార్డింగ్ నృత్యాల వంటి ప్రమాదకరమైన లైంగిక శ్రమలోకి నెట్టివేయబడ్డాయి. కుల, వర్గ, మగస్వామ్య సంస్కృతి ఈ రెండిటి మధ్య గీతను గీసి, నియంత్రించింది. 1947 తర్వాత పోషక వర్గ మగస్వామ్య చూపుతో రూపుదిద్దుకున్న సినిమావరణం, మధ్యతరగతి మగవాళ్ళకు ఒక పక్క రికార్డింగ్ డాన్సులు, మరో పక్క శాస్త్రీయ నృత్యరూపాలు, ఈ రెండిటినీ ఒకే తెర మీద చూపించింది. పౌరాణిక, జానపద సినిమాల్లో మగ ఋషుల తపస్సును భగ్నం చెయ్యటానికో, దేవేంద్రుడి సభలో రంభా ఊర్వశి నృత్యాలనో, రాజుసభలో నృత్యమనో, మగ కవికి ఉత్సాహం అందించటానికో, మగ హీరోల శృంగార కలల్లోనో వివిధ రకాల శృంగార శాస్త్రీయ నృత్య రూపాలు వాడారు. సాంఘిక సినిమాలు పెరిగాక, మగ పాత్రలు క్లబ్బుకు వచ్చినప్పుడు మర్యాదస్థులు కాని స్త్రీలు కాబట్టి, వాళ్ళతో రికార్డింగ్ నృత్యాలు చేయించారు.

సినిమాల్లో శృంగార నృత్యాలు, సంసార పాత్రలు, క్లబ్బు నృత్యాలు... ఏం చేసే స్త్రీలకయినా, మధ్యతరగతి కుటుంబ స్త్రీలకు లేని స్వతంత్ర జీవితం, డబ్బు, స్వేచ్ఛ వృత్తిరీత్యా లభిస్తుంది. అయితే, మగస్వామ్య ద్వంద్వ విలువలను కాపాడటం కోసం, ప్రేక్షకుల కోసం తెరమీద ఎంత రిస్కీ పాత్ర పోషించినా, బయట మాత్రం సంప్రదాయ మహిళల వలె మగ ఆధారిత జీవన విధానాన్ని అనుకరించాలి. కొంతమంది పెట్టి పుట్టిన వాళ్ళు తప్ప ఎవరూ తమ స్వతంత్రతను చూపించుకోలేరు. 1990లలో ఆర్థిక ఉద్దీపన విధానాల అనంతరం లైంగికత, శరీరం, బట్టల గురించిన విలువలు తీవ్ర గతిన మారిన తర్వాత, గత ఇరవయ్యేళ్ళల్లో తెరపై జీవితానికి, తెర బయట జీవితానికి మధ్య తేడా చెరిగి, హీరోయిన్ల స్వతంత్ర జీవితం కొంత వెలుగులోకి వచ్చింది. తమది కాని సంప్రదాయ జీవితాన్ని నటించాల్సిన ఒత్తిడి కొంత తగ్గింది.కానీ తెలుగు మగస్వామ్య చూపు ఇంకా బలంగా నిలబడే ఉంది. వెల్లువలా వచ్చిన సాంస్కృతిక మార్పును పక్కకు తోసి నయానో భయానో కొంత స్వతంత్రం, అధికారం, సమానత్వం రుచి చూసిన ఇటువంటి ఆడవాళ్లను బట్టల పేరుతో కట్టడి చెయ్యాలని చూస్తోందది. 19వ శతాబ్దపు మగ సంస్కర్తలు తాము ఆడవాళ్ళ ఉద్ధరణ కోసమే అంతా చేస్తున్నామని భావిస్తే, ఇప్పటి సినిమా--మీడియా సంస్కర్తలు స్త్రీల రక్షణ కోసమే ఇదంతా చేస్తున్నామని అంటున్నారు.

19వ శతాబ్దపు చివర్లో బ్రిటిషు వాళ్ళు తీసుకొచ్చిన మార్పులను దేవదాసీ సమూహానికి చెందిన బెంగళూరు నాగరత్నమ్మ వంటి స్త్రీలు-- ముద్దు పళని రాసిన శృంగార కావ్యం 'రాధికా సాంత్వనం' ప్రచురించి వ్యతిరేకించారు. కొన్ని దశాబ్దాల తర్వాత 20వ శతాబ్దంలో ముత్తు లక్ష్మిరెడ్డి వంటి మరి కొంతమంది కళలు, కళారూపాలు సంతరించుకున్న కులస్వామ్య రూపాన్ని వద్దన్నారు.

## ఏపీలో టాటా గ్రూప్ ప్రాజెక్టులు వేగవంతం చేయండి: సీఎం చంద్రబాబు

దావోస్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తో టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ ఏడాది దావోస్ పర్యటనపై ముఖ్యమంత్రిని.. చంద్రశేఖరన్ అడిగి తెలుసుకున్నారు. ప్రపంచ పారిశ్రామిక రంగ పోకడలు, పారిశ్రామిక వేత్తల ఆలోచనలు తెలుసుకోవడానికి ఇదో మంచి వేదిక అని సీఎం అన్నారు. ఏపీనీ బ్రాండ్ చేయడానికి, కొత్త పాలసీలపై మార్కెట్‌లో అంచనా వేయడానికి ఈ పర్యటన ఎంతో దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. 2025 దావోస్ పర్యటనలో జరిపిన చర్చల్లో ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయని చంద్రబాబు చెప్పారు.

మూడు రోజులు వేర్వేరు సమావేశాల ద్వారా గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఏఐ, అగ్రికల్చర్, టూరిజం వంటి రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న విజయాలు వివరించామన్నారు. గతంతో పోలిస్తే భారత్ పట్ల ప్రపంచ దిగ్గజ సంస్థలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. యువశక్తి, సమర్థ నాయకత్వం, పాలసీల కారణంగా నేడు ప్రతీ రంగంలో భారత్‌లో కంపెనీల స్థాపనకు అవకాశాలు పెరుగుతున్నాయని సీఎం అభిప్రాయపడ్డారు. వివిధ రంగాల్లో ప్రపంచ దిగ్గజ కంపెనీల ఆలోచనలు, తన అనుభవాలను టాటా సన్స్ చైర్మన్ పంచుకున్నారు. విశాఖలో టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్, అమరావతి క్వాంటం వ్యాలీ, కర్నూలులో తలపెట్టిన సోలార్ పవర్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాల నిర్వహణపై టాటా ట్రస్ట్ నుంచి ప్రత్యేకంగా అధికారులను పంపి దీనిపై చర్చిద్దామని చంద్రశేఖరన్ చెప్పారు. రాష్ట్రంలో టాటా గ్రూపు చేపట్టిన టూరిజం ప్రాజెక్టులు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో 3 స్పోర్ట్స్ సిటీలు నిర్మించే ఆలోచనలో ఉన్నామని, ఈ రంగంలో పెట్టుబడులకు అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో టాటా గ్రూప్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కోరగా అన్నింటినీ సమీక్షంచి ప్రాజెక్టుల పూర్తికి సహకరిస్తామని టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ తెలిపారు.

## తిరుమలలో 'రథసప్తమి'..

మొదటి పేజీ తరువాయి

తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులతో కలిసి ఏర్పాట్ల వివరాలను ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.

"రథసప్తమి రోజున ఏడు వాహనసేవలపై మలయప్ప స్వామి భక్తులకు దర్శనమిస్తారు. ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనంతో ప్రారంభమై.. రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహన సేవతో వాహనసేవలు ముగుస్తాయి. వైకుంఠ ద్వార దర్శనాలు, బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాం. అలాగే రథసప్తమి వేడుకలను కూడా వైభవంగా నిర్వహిస్తాం. రద్దీ దృష్ట్యా తిరుపతిలో 24 నుంచి 26 వరకు సర్వదర్శనం (ఎస్ఎస్‌డీ) టోకెన్ల జారీ రద్దు చేశాం. మాడవీధుల్లో 3,700 మంది శ్రీవారి సేవకుల సాయంతో 14 రకాల వంటకాలతో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశాం. 1,260 మంది పోలీసులు, 1200 మంది విజిలెన్స్ సిబ్బందితో భక్తులకు భద్రతా ఏర్పాట్లు చేశాం. ఆర్టీసీ బస్సుల ద్వారా 2,300 ట్రిపులు నడిచేలా ప్రణాళికలు రూపొందించాం. వాహనసేవల ముందు 56 కళా బృందాలతో ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు ఉంటాయి. 2.50 లక్షల మంది భక్తులు రథసప్తమి వేడుకలకు వస్తారని అంచనా" అని తెలిపారు. అంతకుముందు తిరుమలలోని నాలుగు మాడవీధుల్లో తితిదే అధికారులతో కలిసి బీఆర్ నాయుడు తనిఖీలు చేశారు. రథసప్తమి వేడుకలకు వచ్చే భక్తుల సౌకర్యాలపై తితిదే, విజిలెన్స్ అధికారులతో చర్చించి, పలు సూచనలు చేశారు.

## ట్రక్కును ఢీకొన్న రైలు.. తప్పిన పెను ప్రమాదం!

ఝూరండ్‌లో పెనుప్రమాదం తప్పింది. రైల్వే క్రాసింగ్ వద్ద పట్టాలపై నిలిచి ఉన్న ఓ ట్రక్కును



రైలు ఢీకొంది. అయితే, ఈ ఘటన లో ప్రాణనష్టం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి.

రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవ్‌ఘర్ జిల్లాలోని నవాదిహ్ రైల్వే క్రాసింగ్ వద్ద భారీ ట్రాఫిక్ కారణంగా ఓ ట్రక్కు అక్కడే పట్టాలపైనే నిలిచింది. అంతలోనే వచ్చిన గోండా- ఆసన్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు.. ట్రక్కు వెనుక భాగాన్ని ఢీకొంది. ట్రక్కు పక్కకు జరిగిన దృశ్యాలు వీడియోలో రికార్డయ్యాయి. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం కలగలేదని జాసిడిహ్ స్టేషన్ మేనేజర్ శంకర్ శైలేష్ వెల్లడించారు.

ప్రమాదం కారణంగా జాసిడిహ్- ఆసన్‌సోల్ మార్గంలో రైళ్ల రాకపోకలకు సుమారు రెండు గంటల పాటు అంతరాయం ఏర్పడిందని ఆసన్‌సోల్ రైల్వేడివిజన్ అధికారి తెలిపారు. దెబ్బతిన్న ఇంజిన్‌ను తొలగించామని, ఈ ఘటనపై విచారణకు నలుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు.

## మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయట్లేదని ప్రమాణం చేసి చెబుతారా?: కేటీఆర్



రేవంత్‌రెడ్డికి పరిపాలన చేతకాదు.. అసమర్థ పాలన. మేము ఏ తప్పూ చేయలేదు.. ఎవరికీ భయపడేది లేదు. కేవలం రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. సిట్ విచారణకు కచ్చితంగా హాజరవుతా. ఫోన్ ట్యాపింగ్ కేసులో సంబంధంలేని నేతలను ప్రశ్నించారు. సిట్ అధికారులను కూడా కొన్ని ప్రశ్నలు అడుగుతా. నా ఫోన్ ట్యాప్ అవుతుందా? అని సిట్ అధికారులను అడుగుతా. ఫోన్ ట్యాపింగ్ ప్రభుత్వాలు చేయవు.. పోలీసు వ్యవస్థ చేస్తుంది. శివధర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి వంటి అధికారులను ప్రశ్నించట్లేదు. మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయట్లేదని ప్రమాణం చేసి చెబుతారా? కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని చెబితే ఖండించలేదు" అని కేటీఆర్ అన్నారు.

## 'టీమ్ ఇండియా' అని పిలవొద్దంటూ పిటిషన్:

మొదటి పేజీ తరువాయి

బీసీసీఐ నేతృత్వంలో ఏర్పాటైన జట్టును 'టీమ్ ఇండియా'గా అభివర్ణించకుండా ప్రసారభారతికి ఆదేశాలివ్వాలంటూ సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలైంది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి పిటిషన్లతో కోర్టులపై భారం మోపొద్దంటూ పిటిషనర్‌కు చురకలంటించింది.

న్యాయవాది రీపక్ కన్సల్ ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ప్రైవేటు సంస్థ అయిన బీసీసీఐ నేతృత్వంలోని జట్టును 'టీమ్ ఇండియా' 'భారత జాతీయ జట్టు' అని పిలవడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని పేర్కొన్నారు. దీనికి కేంద్రం నుంచి కూడా ఎలాంటి అనుమతులు లేవని వాదించారు. దీనిపై ధర్మాసనం అసహనం వ్యక్తంచేస్తూ.. పిటిషన్‌ను కొట్టివేసింది. 'మీరు ఇంట్లో కూర్చుని ఇలాంటి పిటిషన్లు తయారుచేస్తున్నారు. ఈ పేరుతో మీకు వచ్చిన సమస్య ఏంటి?' అని ధర్మాసనం న్యాయవాదిని ప్రశ్నించింది. దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రతిచోటా ఆ జట్టు ఆడుతున్న విషయాన్ని ప్రస్తావించింది. ఈ పిటిషన్ దాఖలు చేయడం కోర్టు సమయంతో పాటు మీ సమయాన్ని కూడా వృథ చేయడమేనని మండిపడింది.

## ఇండిగోకు 'డిసెంబర్' దెబ్బ.. లాభంలో 78 శాతం క్షణత

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ గురువారం త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ.549.1 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.2448.8 కోట్ల లాభంతో పోలిస్తే 78 శాతం క్షణత నమోదైంది. కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు, గతేడాది డిసెంబర్‌లో తలెత్తిన విమాన సేవల్లో అంతరాయం వంటివి లాభాలపై ప్రభావం చూపాయి.కొత్త కార్మిక చట్టాల అమలుకు రూ.969 కోట్లు, కార్యకలాపాల అంతరాయాల కారణంగా రూ.577 కోట్లు ఖర్చయినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. మొత్తంగా ఈ త్రైమాసికంలో రూ.1546 కోట్లు ప్రభావం పడినట్లు పేర్కొంది. కరెన్సీ లావాదేవీలకు సంబంధించి డాలర్ ఆధారిత భవిష్యత్ చెల్లింపుల కోసం మరో రూ.1,035 కోట్లను డిసెంబర్ త్రైమాసికంలో మినహాయించినట్లు ఇండిగో పేర్కొంది. మొత్తం ఆదాయం రూ.24,540.6 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.22,992.8 కోట్లతో పోలిస్తే కాస్త పెరిగింది.

గతేడాది డిసెంబర్‌లో వందలాది విమాన సర్వీసులను ఇండిగో రద్దు చేసిన సంగతి తెలిసిందే. దీంతో వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో టికెట్ మొత్తాలను కంపెనీ రిఫండ్ చేసింది. ప్రయాణికులకు పరిహారం చెల్లించడంతో పాటు, గుడ్‌వెల్ గెశ్చర్ ఓచర్ల కింద ఒక్కో ప్రయాణికుడికి రూ.10వేలు చొప్పున చెల్లిస్తామని హామీ ఇచ్చింది. దీంతో పాటు ఇటీవల డీజీసీఏ ఇండిగోకు రూ.22 కోట్ల జరిమానా విధించడంతో పాటు రూ.50 కోట్లు బ్యాంక్ గ్యారెంటీ చెల్లించాలని ఆదేశించింది. ఫిబ్రవరి 10 వరకు వింటర్ షెడ్యూల్‌లో 10 శాతం కోత పెట్టింది. ఈ ప్రభావం తాజా త్రైమాసిక ఫలితాల్లో కనిపించింది. రాబోయే త్రైమాసికంలోన ఈ ప్రభావం పడొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.


## మూడు రోజుల నష్టాలకు బ్రేక్.. రాణించిన సూచీలు

మొదటి పేజీ తరువాయి

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ఈయూపై విధించిన టారిఫ్‌లపై ట్రంప్ వెనక్కి తగ్గడం, భారత్‌తో త్వరలో అద్భుతమైన ట్రేడ్ డీల్ ఉండబోతోందంటూ దావోస్ వేదికగా ఆయన చేసిన ప్రకటన మార్కెట్‌లో ఉత్సాహాన్ని నింపింది. దీంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ వేస్తూ సూచీలు లాభాలతో ముగిశాయి.సెన్సెక్స్ ఉదయం 82,459.66 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,909.63) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,783.18 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 397.74 పాయింట్ల లాభంతో 82,307.37 వద్ద ముగిసింది. నిఫ్టీ 132.40 పాయింట్ల లాభంతో 25,289.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠాల నుంచి కాస్త కోలుకుని 91.62గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎటర్నెల్, టైటాన్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.55 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4824 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## జూన్ తర్వాత మళ్లీ రాజకీయ ప్రవేశం గురించి చెబుతా: విజయసాయిరెడ్డి

మొదటి పేజీ తరువాయి



మద్యం స్కామ్ అనేదాన్ని నేను నమ్మడం లేదని చెప్పా. నేను రూ.వందల కోట్లు సంపాదించానని కోటరీ ఆరోపణలు చేసింది. నా కుమార్తెను ఇచ్చినంత మాత్రాన ఆ ఆస్తులన్నీ నావి కావు. విశాఖలో ఆస్తులు సంపాదించానని నాపై దుష్ప్రచారం చేశారు. నా ఆస్తులని రుజువైతే రాజకీయాల నుంచి తప్పుకొంటానని చెప్పా. విశాఖలో ఒక్క అపార్ట్‌మెంట్ తప్ప నాకేమీ లేదు. నాపై దుష్ప్రచారం చేసిన వారికి సరైన బుద్ధి చెప్పాలని కోరుకుంటున్నా. నాకు సంబంధంలేని విషయాల్లో నన్ను ఇరికించారు.విజయసాయిరెడ్డి భయపడే వ్యక్తి కాదు. అధికారం అనేది ఎవరికీ శాశ్వతం కాదని గ్రహించాలి. నేను రాజకీయాల నుంచి విరమించుకోలేదు. రాజకీయాల్లో స్ట్రాటజీ ఉండాలి.. అలాగే ముందుకెళ్లాలి. ఏడాదిగా నేను వ్యవసాయం చేసుకుంటున్నా. అప్పుడప్పుడు ట్వీట్లు మాత్రమే పెట్టా. నేను ఎవరినీ విమర్శించలేదు.. జగనే నన్ను విమర్శించారు. విజయసాయి ఎవరి వద్ద చెయ్యి చాచడు. నాపై చేసిన వ్యాఖ్యలను జగన్ విత్‌డ్రా చేసుకోవాలి. జగన్ వద్ద నేను పాలేరులా పనిచేశా. కోటరీ మాటలు నమ్మి పొగబెట్టి బయటకు పంపించారు. నా సమాధానాలు కొన్నింటిని ఈడీ అధికారులు రికార్డు చేశారు. మరి కొన్ని సమాధానాలు మాత్రం రికార్డు చేయలేదు. మద్యం స్కామ్ జరిగిందా? లేదా? అని అడిగారు. నాకు తెలియదని చెప్పా. ఆ స్కామ్‌లో ఉన్నవారినే అడగాలని చెప్పా. నెంబర్-2 మీకు తెలియదా అని అడిగారు. ప్రాంతీయ పార్టీల్లో నెంబరు-2 స్థానం ఉండదు. నెంబరు-2 అని నాపై ముద్రవేశారు. కేసుల విషయంలో నేను నెంబర్-2 అవుతాను. లాభాల విషయంలో మాత్రం నా స్థానం వంద తర్వాతే. నన్ను మళ్లీ విచారణకు పిలుస్తారని అనుకుంటున్నా" విజయసాయిరెడ్డి తెలిపారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం జనవరి 23, 2026

## ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ మనోహర్ గారిపై ఓయూ వైస్ ఛాన్సలర్ తీసుకున్న అన్యాయం



**భారతీయ వెలుగు 22**
ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ మనోహర్ పై ఓ యు వైస్ ఛానల్ తీసుకున్న చర్యలు అన్యాయమని రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం నాయకులు వడ్ల కృష్ణ శ్రీ వంగ ఖండించారు అధ్యాపకులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఓయూ వైస్ ఛాన్సలర్ గారికి తెలియజేసినందుకే ఈ విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు.
ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేసి, ఈ విధంగా చేసినందుకు ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మనోహర్ గారికి బహిరంగంగా క్షమాపణలు తెలియజేయాలని డిమాండ్ చేశారు.

## లోక కళ్యాణార్థం అతిరుద్ర మహా యజ్ఞం

**- జనవరి 25 నుండి ప్రారంభం**
**- ఆధ్యాత్మిక సేవా మండలి ప్రతినిధులు సిగుర్ల పల్లి రమేష్**



**భారతీయ వెలుగు : వికారాబాద్, ప్రతినిధి, జనవరి: 22,**
వికారాబాద్ పట్టణ ఆధ్యాత్మిక చరిత్రలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుంది. ఆధ్యాత్మిక సేవా మండలి గంగవరం ఆధ్వర్యంలో, బాల మార్తాండ మహారాజ్ పర్యవేక్షణలో "అతిరుద్ర మహా యజ్ఞ సప్తాహ మహోత్సవం శత చండి రాజశ్యామల యాగం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆధ్యాత్మిక సేవా మండలి ప్రతినిధులు చిగుర్లపల్లి రమేష్ అన్నారు. ఏడు రోజుల పాటు ఆధ్యాత్మిక వేడుకలు జనవరి 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు స్థానిక చిగుళ్లపల్లి గ్రౌండ్‌లో ఈ మహా యజ్ఞాలు జరగనున్నాయన్నారు. లోక కళ్యాణం, సమాజ శాంతి దేశవ్యాప్తంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సంకల్పిస్తూ ఈ క్రతువును నిర్వహిస్తున్నారు. పరమశివుని అనుగ్రహం కోసం అత్యంత శక్తివంతమైన రుద్ర పారాయణలు, హోమాలు నిర్వహించబడతాయి. అమ్మవారి ఆశీస్సుల కోసం వందలాది మంది రుత్విక్కులచే చండీ సప్తశతి పారాయణాలు జరుగుతాయి. ఈ మహా యజ్ఞం యొక్క ప్రత్యేకత ఏమిటంటే, దీనిని ఎటువంటి రాజకీయ పార్టీల రంగు లేకుండా, కులమతాలకు అతీతంగా మానవతా దృక్పథంతో నిర్వహిస్తున్నారు. భక్తి భావం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం లో పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఏడు రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక సప్తాహంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ఆ దైవ ఆశీస్సులు పొందాలని ఆధ్యాత్మిక సేవా మండలి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## మెటా గ్లోబల్ పాలసీ హెడ్ తో మంత్రి నారా లోకేశ భేటీ

**- దావోస్‌లో మెటా ప్రతినిధులతో మంత్రి నారా లోకేశ్ సమావేశం**
**- విశాఖలో డేటా సెంటర్ సామర్థ్యం పెంపుపై కీలక చర్చలు**
**- రియాలిటీ ల్యాబ్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ప్రతిపాదన**
**- వాట్సాప్ ద్వారా పౌరసేవలను విస్తరించాలని నిర్ణయం**




విశాఖ ఏఐ సామర్థ్యాన్ని వాడుకోవడమే లక్ష్యమని వెల్లడి ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, దావోస్‌లో పర్యటిస్తున్న ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్, సోషల్ మీడియా దిగ్గజం 'మెటా' (ఫేస్‌బుక్ మాతృ సంస్థ) ప్రతినిధులతో సమావేశమయ్యారు. మెటా గ్లోబల్ పాలసీ విభాగాధిపతి కెవిన్ మార్టిన్‌తో ఆయన భేటీ అయి రాష్ట్రంలో పెట్టుబడులు, విస్తరణ అవకాశాలపై చర్చించారు.
ఈ సమావేశంలో ప్రధానంగా మూడు కీలక అంశాలపై చర్చించినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. విశాఖపట్నంలో ఇప్పటికే ఉన్న మెటా డేటా సెంటర్ సామర్థ్యాన్ని సంస్థ అంతర్జాతీయ అవసరాలకు అనుగుణంగా భారీగా పెంచడంపై చర్చించారు. దీంతో పాటు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ భాగస్వామ్యంతో 'రియాలిటీ ల్యాబ్స్-ఫోకస్డ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపైనా చర్చలు జరిగాయి.
అంతేకాకుండా, రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్, పౌర సేవలను మరింత విస్తృతం చేసేందుకు వాట్సాప్ ఆధారిత సేవలను పెంచాలని నిర్ణయించారు. ఈ చర్చలు ఫలప్రదంగా సాగాయని, మెటాతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నామని లోకేశ్ పేర్కొన్నారు. విశాఖపట్నం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## మోదీపై దావోస్ వేదికగా ట్రంప్ వ్యాఖ్యలు

**- మోదీపై ప్రశంసలు కురిపించిన ట్రంప్**
**- మోదీని అద్భుతమైన నాయకుడుగా అభివర్ణించిన అమెరికా అధ్యక్షుడు**
**- భారత్‌తో బలమైన వాణిజ్య ఒప్పందం త్వరలోనే కుదురుతుందని వెల్లడి**



దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదికగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసలు కురిపించారు. మోదీని "అద్భుతమైన నాయకుడు"గా అభివర్ణించిన ట్రంప్, భారత్‌తో బలమైన వాణిజ్య ఒప్పందం త్వరలోనే కుదురుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భారతదేశంతో గొప్ప ఒప్పందం కుదుర్చుకుంటానని ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలపై ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.
అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న కారణంగా ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై 50 శాతం సుంకాలు విధించడంతో ఇటీవల ఇరు దేశాల సంబంధాలు కొంతమేర సున్నితంగా మారాయి. ఈ నేపథ్యంలో భారత్ - అమెరికా వాణిజ్య చర్చల్లో ప్రతిష్ఠంభన ఏర్పడింది.
ముఖ్యంగా వ్యవసాయం, పాడి పరిశ్రమల రంగాల్లో అమెరికా మార్కెట్ యాక్సెస్ కోరుతోంది. కానీ, దీనివల్ల దేశంలో వ్యవసాయంపై ఆధారపడిన రైతులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. గత ఏడాది ఫిబ్రవరిలో వాణిజ్య చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరు దేశాలు అంగీకరించినప్పటి నుంచి ఒప్పందానికి దగ్గరగానే ఉన్నామని చెబుతున్నాయి.

# సింగరేణి సీబీఐ సరే -కాళేశ్వరం ఏమయింది !?



తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం విచారణల రాజకీయం పతాక స్థాయికి చేరింది. సింగరేణి అక్రమాలపై సీబీఐ విచారణకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విసిరిన సవాల్ ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక లేఖ రాస్తే చాలని, విచారణకు తాము సిద్ధమని ఆయన చెబుతున్నారు. అయితే సింగరేణి కంటే అత్యంత భారీ కుంభకోణంగా భావిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సీబీఐ విచారణకు లేఖ రాసినా స్పందన లేదు. ఆ కేసు కోల్డ్ స్టోరేజీలోకి వెళ్లింది.

### కాళేశ్వరం అక్రమాలపై కదలని సీబీఐ

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరిపించాలని గత ఏడాది సెప్టెంబర్‌లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి, లేఖ రాశారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ప్రకారం అక్రమాలు జరిగాయని స్వయంగా కిషన్ రెడ్డి కూడా పలుమార్లు ఆరోపించారు. కానీ, క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ అడుగు ముందుకు పడలేదు. కేసును సీబీఐ తీసుకుంది. ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసినట్లుగా ప్రచారం జరిగింది. కానీ ఎలాంటి విచారణలు ప్రారంబం కాలేదు. కానీ కిషన్ రెడ్డి ఇప్పుడు సింగరేణి పై సీబీఐ విచారణకు లేఖ రాస్తే చేయిస్తామని అంటున్నారు.

### బురద చల్లుకోవడమే రాజకీయం

రాష్ట్రంలోని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకోవడమే పనిగా పెట్టుకున్నాయి. సింగరేణి టెండర్లలో అక్రమాలు జరిగాయని హరీష్ రావు లేఖలు రాశారు. కేటీఆర్ అదే పనిగా ఆరోపణలు చేస్తున్నారు. సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తున్నారు. అలాగే పాత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన స్కామ్?లపై ఎందుకు మాట్లాడటం లేదని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. మరోవైపు, ఫోన్ ట్యాపింగ్ వంటి కేసులతో ప్రభుత్వం తమను ఇబ్బంది పెడుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ రాజకీయ యుద్ధంలో అసలు విచారణలు జరిగి నిజాలు బయటకు వస్తాయా లేక కేవలం ప్రచారానికే పరిమితమవుతాయా అన్నది సందేహంగా మారింది.

### అందరిదీ డైవర్షన్ గేమ్సేనా

ప్రజల్లో ఎవరి ప్రచారం బలంగా ఉంటే అదే నిజమనే స్థాయికి ప్రస్తుత పరిస్థితులు చేరాయి. ఒక స్కామ్‌ను కప్పిపుచ్చడానికి మరొక స్కామ్‌ను తెరపైకి తెస్తూ డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని సామాన్య ప్రజలు భావిస్తున్నారు. కాళేశ్వరం విచారణలో జాప్యం, సింగరేణిపై కొత్త ఆరోపణలు వెరసి.. తెలంగాణ రాజకీయం కేవలం విచారణల చుట్టూ తిరిగే ఓ పొలిటికల్ డ్రామా గా కనిపిస్తోంది. నిజంగా అవినీతిని అంతం చేయాలనే చిత్తశుద్ధి ఏ పార్టీకి ఉందనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

# ఉద్యోగులకు ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ - నో వెయిటింగ్, ఇక నుంచి నేరుగా..!!




తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం ప్రకటించింది. తాజాగా సంక్రాంతి వేళ ఉద్యోగులకు ఒక డీఏ విడుదల చేసిన ప్రభుత్వం.. బకాయిల విషయంలో గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి నిధుల ను జమ చేస్తున్నట్లు వెల్లడించింది.
అదే సమయంలో రిటైర్ అవుతున్న ఉద్యోగుల ప్రయోజనాలు దక్కే విధంగా నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. ఇక.. ఇప్పుడు కాంట్రాక్టు.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది.
తెలంగాణ లో పని చేసే కాంట్రాక్టు.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా సంక్రాంతి సమయంలో సీఎం రేవంత్ స్వయంగా డీఏ విడుదల పైన ప్రకటన చేసారు. దీని కారణంగా ప్రభుత్వం పైన రూ 227 కోట్ల మేర భారం పడుతుందని వివరించారు. తమ ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతీ నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తుందని... ప్రతీ ఉద్యోగికి రూ 1.02 కోట్ల మేర భీమా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అదే సమయంలో క్రాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రయోజనం కలిగేలా నిర్ణయం ప్రకటించారు. వారికి సైతం రెగ్యులర్ ఉద్యోగుల తరహాలోనే నేరుగా ప్రతీ నెలా ఒకటో తేదనే వారి బ్యాంకు ఖాతాల్లో జీతాలు జమ కానున్నాయి. ఏప్రిల్ నుంచి ఈ విధానం అమలు చేయాలని డిసైడ్ అయ్యారు.
కాగా, ప్రస్తుతం ఔట్ సోర్సింగ్.. కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వేతనం అందుతోంది. ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లింపులు చేస్తే..ఆ ఏజెన్సీలు ఉద్యోగుల ఖాతాల్లో నెల వారీ వేతనం జమ చేసేవి. అయితే, కొన్ని ఏజెన్సీల తీరు పైన ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. కొన్ని ఏజెన్సీలు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చే వేతనాల్లో కోత విధిస్తున్నాయి. కొన్ని ఏజెన్సీలు నకిలీ ఉద్యోగులను సృష్టించి అక్రమంగా ప్రభుత్వం నుంచి వేతనాలు పొందుతున్నాయి. అదే సమయంలో ప్రభుత్వం జమ చేసే పీఎఫ్, ఈఎస్ఐ నిధులను కూడా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయటం లేదనే ఫిర్యాదులు అందుతున్నాయి. దీంతో ఇలాంటి అక్రమాలకు ముగింపు పలికేందుకు ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇక నుంచి థర్డ్ పార్టీ ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వమే వారి ఖాతాల్లో నగదు జమ చేయనుంది. దీని ద్వారా దాదాపు అయిదు లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

# గుంపుమేస్త్రీ, గుంటనక్క -- కవిత అస్సలు తగ్గట్లేదుగా!



ఫోన్ ట్యాపింగ్ అంశం రేవంత్ రెడ్డి, హరీష్ రావు ఆడుతున్న నాటకంగా కవిత భావిస్తున్నారు. ఇదే విషయాన్ని ఆమె భిన్నంగా చెబుతున్నారు. గుంపుమేస్త్రి, గుంట నక్క కలిసి ఆడుతున్న నాటకంగా తేల్చారు. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పక్కదారి పట్టించడానికి చేస్తున్నారట. ముచ్చర్ల సత్యనారాయణ అనే ఉద్యమకారుని జయంతిని కవిత జాగృతి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లను ఇవ్వకుండా ఎగ్గొట్టాడనికి ఆ అంశం చర్చకు రాకుండా ఉండటానికి గుంపుమేస్త్రి, గుంటనక్క కలిసి ఈ డ్రామాలు ఆడుతున్నారన్నారు.
కేటీఆర్ పైనా కవిత సెటైర్లు వేశారు. సికింద్రాబాద్ జిల్లా కోసం ఉద్యమిస్తామని.. మళ్లీ బీఆర్ఎస్ రాగానే జిల్లా ఏర్పాటు చేస్తామని కేటీఆర్ చేస్తున్న ప్రకటనలను ఎద్దేవా చేశారు. పదేళ్ల పాటు ఉద్యమాలు జరిగినప్పుడు అణిచివేసి.. కేసులు పెట్టించిన కేటీఆర్ ఇప్పుడు జిల్లాను ఏర్పాటు చేస్తామనడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లాల పునర్విభజన జరిగినప్పుడు సికింద్రాబాద్ ను జిల్లాగా చేయడంతో పాటు, ప్రొఫెసర్ జయశంకర్ పేరును ఒక జిల్లాకు పెట్టాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో ఎన్నికల్లో పోటీపైనా స్పందించారు. నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నారన్న ప్రచారం జరుగుతోంది. కానీ దాన్ని ఆమె తోసిపుచ్చారు. తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా ఇంకా పూర్తిస్థాయిలో అవతరించలేదన్నారు. కానీ తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడే వారికి అండగా ఉంటామని కవిత స్పష్టం చేశారు. అంటే జాగృతి మద్దతుదారులను ఇండిపెండెంట్లుగా నిలబెట్టే అవకాశం ఉంది.

# మున్సిపల్ వార్: రేవంత్ పరుగులు



మున్సిపల్ ఎన్నికలను ఫిబ్రవరిలో పూర్తి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం రెడీ అయిపోయింది. రిజర్వేషన్లను కూడా ఖరారు చేశారు. ఇక ఎన్నికల షెడ్యూల్ రావడమే మిగిలింది. దీనికి ప్రిపరేషన్ గా సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ప్రారంభించారు. బహిరంగసభలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కనీసం 90శాతం వార్డుల్లో గెలవాలని టార్గెట్ గా పెట్టుకుని .. పార్టీ నేతలకు బాధ్యతలు ఇచ్చారు. జిల్లాల వారీగా మున్సిపాలిటీలను ఎంపిక చేసి టార్గెట్లు ఫిక్స్ చేసి నేతలను పనిలోకి దించారు. తాను కూడా ప్రచార బరిలోకి దిగారు.

### మున్సిపల్ ఎలక్షన్ గ్రౌండ్‌లో రేవంత్ పరుగులు

కాంగ్రెస్ వైపు నుంచి చాలా సీరియస్ గా సన్నాహాలు జరుగుతున్నాయి. కానీ భారత రాష్ట్ర సమితి వ్యవహారమే తేడాగా ఉంది. ఆ పార్టీ మున్సిపల్ ఎన్నికల కార్యచరణ అసలు హైకమాండ్ స్థాయిలో ఏమీ లేదు. నియోజకవర్గాల బాధ్యులుగా ఉన్న వాళ్లు మాత్రమే బాధ్యత తీసుకోవాలన్నట్లుగా వదిలేశారు. ఫలితంగా చాలా మంది పైపైన మున్సిపల్ ఎన్నికల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. సీరియస్ గా దృష్టి పెట్టడం లేదు. పెద్ద మొత్తంలో ఖర్చయ్యే అవకాశం ఉండటం.. స్థానిక క్యాడర్ ను పార్టీ తరపున బరిలోకి దించితే ఖర్చు అంతా తామే పెట్టుకోవాలని ఎక్కువ మంది బీఆర్ఎస్ నేతలు కంగారు పడుతున్నారు. వీలైనంత దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు.

### లోకల్ క్యాడర్ కే వదిలేస్తున్న బీఆర్ఎస్

వీరందర్నీ మోటివేట్ చేసి.. ఖర్చుకు వెనుకాడకుండా గౌరవప్రదమైన స్థానాలు గెలిచేలా చూసుకోవాలని కార్యోన్ముఖుల్ని చేయడానికి బీఆర్ఎస్ నాయకత్వానికి తీరిక లేకుండా పోయింది. కేటీఆర్ సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన తమ పార్టీ వారిని అభినందించే సమావేశాలకు జిల్లాలకు వెళ్తున్నారు. కానీ మున్సిపల్ పోరుపై అంత దృష్టి పెట్టలేదు. కేసీఆర్ ఎప్పుడో ఓ సారి వచ్చి మాట్లాడి పోవడం వల్ల లాభం కంటే నష్టమే జరుగుతోంది. నీళ్ల పంచాయతీని పెట్టాలనుకుని ప్రయత్నించారు. కానీ వారు రాజేసిన మంటను పెద్దది చేయడానికి వారికి తీరిక లేకుండా పోయింది. ఆ మంటను ఆర్పడమే కాకుండా.. రివర్స్ లో బీఆర్ఎస్‌కే సెగ తగిలేలా చేస్తున్నారు రేవంత్.

### గౌరవప్రదమైన స్థానాలు గెలవకపోతే కష్టమే !

సర్పంచ్ ఎన్నికలు పార్టీలకు అతీతంగా జరుగుతాయి. ఎవరు గెలిచినా మా పార్టీ సానుభూతిపరులని చెప్పుకునేందుకు చాన్స్ ఉంటుంది. కానీ మున్సిపల్ ఎన్నికల్లో అలాంటి అవకాశం ఉండదు. ఈ సారి వచ్చే ఫలితాలు చాలా స్పష్టంగా ఉంటాయి. అందుకే బీఆర్ఎస్ ..పంచాయతీల్లో తాము కాంగ్రెస్ కు గట్టి పోటీ ఇచ్చామని చెప్పుకున్నట్లుగా ఇక్కడ చెప్పుకోవడానికి అవకాశం ఉండదు. కానీ ఆ పార్టీ అనేక రకాల సమస్యలతో .. మున్సిపల్ ఎన్నికలపై దృష్టి పెట్టలేకపోతోంది. లోకల్ క్యాడర్ కే వదిలేస్తోంది. ఇది ఆ పార్టీకి సమస్యలు తెచ్చి పెట్టే అవకాశాలు ఉన్నాయి.

# 24న జాగో భాగ్యనగర్.. ఛలో బాలాపూర్






**భారతీయ వెలుగు ,హైదరాబాద్, జనవరి 22 :**
బంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లిం చొరబాటుదారులను అరెస్ట్ చేసి తిప్పి పంపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24వ తేదీన నిర్వహిస్తున్న ధర్మ రక్షణ సభ 'జాగో భాగ్యనగర్.. ఛలో బాలాపూర్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధి గోపిశెట్టి ప్రమోద్ పిలుపునిచ్చారు. గురువారం ఉత్సవ సమితి ప్రతినిధులు కె. నర్సింగ్ గౌడ్, వి.సత్యనారాయణ, మల్లికార్జున్, గణేష్లతో కలిసి ఆయన మాట్లాడుతూ మన మౌనమే శత్రువుకు బలమని, కులాల పేరుతో విడిపోకుండా 'హిందువు'గా ఒక్కటై ఐక్యతను చాటాలని అన్నారు. అక్రమ చొరబాటుదారులకు సహకరిస్తున్న మతోన్మాద శక్తులను గుర్తించి సామాజికంగా బహిష్కరించాలని అన్నారు. 1980 నాటి సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ స్ఫూర్తిని మళ్ళీ రగిలించి మన పోరాటాన్ని చాటాల్సిన సమయం వచ్చిందని అన్నారు. 24వ తేదీన నారాయణగూడ నుంచి బాలాపూర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు నారాయణగూడ పోలీస్ స్టేషన్లో, హిమాయత్నగర్ తహసీల్దార్కు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు.

# కవిత మున్సిపల్ వ్యూహం -- పోటీ చేసినా చేయనట్లే !

తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేయాలనుకుంటున్న కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయాలు చేస్తున్నారు. గతంలో ఆమె తండ్రి కేసీఆర్ టీఆరచవతీతీచస్ స్థాపించిన తొలినాళ్లలో స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా పార్టీ పునాదులను ఎలాగైతే పటిష్టం చేసుకున్నారో, ఇప్పుడు కవిత కూడా అదే వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే, ఆమె ప్రస్తుత వ్యూహం మరింత జాగ్రత్తగా అమలు చేస్తున్నారు.



### జాగృతిని పార్టీగా ప్రకటించేందుకు ఇంకా సమయం

ప్రస్తుతం తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మార్చే ప్రక్రియ తుది దశలో ఉంది. అయితే, పార్టీ అధికారిక ప్రకటనకు సాంకేతిక సమయం పడుతున్నందున, ముంచుకొస్తున్న మున్సిపల్ ఎన్నికలను ఆమె ఒక లిట్మస్ టెస్ట్ గా భావిస్తున్నారు. అందుకే, పార్టీ అభ్యర్థులుగా కాకుండా తన సానుభూతిపరులను, జాగృతి కార్యకర్తలను స్వతంత్రులు గా బరిలోకి దించాలనేది ఆమె మాస్టర్ ప్లాన్. అందుకే.. పోటీ చేయడం లేదని.. కానీ అడిగిన వారికి మద్దతిస్తామని అంటున్నారు. ఇది ఒకరకంగా రిస్క్ లేని రాజకీయం అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### గెలిస్తే జాగృతి బలం

ఈ ద్విముఖ వ్యూహంలో ప్రధాన అంశం ఏమిటంటే.. ఒకవేళ ఈ స్వతంత్ర అభ్యర్థులు గణనీయమైన స్థాయిలో విజయం సాధిస్తే, అది కవిత నాయకత్వానికి లభించిన ప్రజామోదంగా ఆమె ప్రచారం చేసుకోవచ్చు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, జాగృతి వైపు చూస్తున్నారని గట్టిగా వినిపించడానికి ఇది తోడ్పడుతుంది. పార్టీ ప్రకటించకముందే ఈ స్థాయిలో ప్రభావం చూపగలిగితే, భవిష్యత్తులో అదొక బలమైన ప్రత్యామ్నాయంగా మారుతుందని ప్రజల్లో నమ్మకం కలిగించవచ్చు.

### ఓడితే అది వారి వ్యక్

మరోవైపు, ఒకవేళ ఫలితాలు ఆశించిన స్థాయిలో రాకపోతే, మేము అధికారికంగా పోటీ చేయలేదు, కేవలం కార్యకర్తలు వ్యక్తిగతంగా పోటీ చేశారు అని చెప్పుకుని పార్టీ ప్రతిష్ట దెబ్బతినకుండా కవర్ చేసుకోవచ్చు ఈ రకమైన రాజకీయ ప్రయోగం ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ బలాన్ని అంచనా వేయడంతో పాటు, ప్రత్యర్థి పార్టీల వ్యూహాలను కూడా అర్థం చేసుకోవడానికి వీలవుతుంది. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌తో ఆమె సంప్రదింపులు జరుపి వ్యూహాలు ఖరారు చేసుకున్నారు. ఈ వ్యూహం వెనుక పక్కా రాజకీయ లెక్కలు ఉన్నట్లు స్పష్టమవుతోంది. అధికారికంగా పార్టీ ముద్ర లేకుండానే బరిలోకి దిగి, ఫలితాలను బట్టి తన తదుపరి అడుగులను కవిత వేయబోతున్నారు.

# జగన్ పాదయాత్రకు ముహూర్తం ఫిక్స్

**- ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర ప్రారంభిస్తానన్న వైఎస్ జగన్**
**- ఇకపై ప్రతి వారం ఒక నియోజకవర్గం కార్యకర్తలతో భేటీ అవుతానని వెల్లడి**
**- ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్న జగన్**

ఏలూరులో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని, ఏ వర్గానికీ మేలు చేయలేదని విమర్శించారు. ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందని, “జగన్ ఉంటే బాగుండేదని”



ఇప్పుడు ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి మిగిలింది ఇంకో మూడేళ్లేనని అన్నారు.
ఇక తాను ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర ప్రారంభిస్తానని జగన్ స్పష్టం చేశారు. ఈ ఏడాదిన్నర పాటు పూర్తిగా ప్రజల్లోనే ఉంటానని, ప్రతి వారం ఒక నియోజకవర్గ కార్యకర్తలతో భేటీ అవుతానని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఏలూరు నియోజకవర్గంతో మొదలు పెడుతున్నామని తెలిపారు.
చంద్రబాబు పాలన మొత్తం అబద్ధాలు, మోసాలేనని ఆరోపించిన జగన్.. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎవరితోనైనా ఎలా కావాలంటే అలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోలీస్ వ్యవస్థను కూడా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.
అలాగే, ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా మారిందని జగన్ అన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ స్కూళ్లకు డిమాండ్ ఉండేదని, ఇప్పుడు విద్యార్థులు భారీగా చదువు మానేస్తున్నారని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్?లో ఉన్నాయని, గత ప్రభుత్వం హయాంలో చేపట్టిన మెడికల్ కాలేజీలను కూడా ఈ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తోందని జగన్ ఆరోపించారు.

# వైట్ కాలర్ ఉద్యోగాలకు ఏఐ ముప్పు.. మరో 4-5 ఏళ్లలో పెను మార్పులు: బిల్ గేట్స్ హెచ్చరిక

**- వైట్ కాలర్, బ్లూ కాలర్ రంగాల్లో భారీ మార్పులు రానున్నాయన్న బిల్ గేట్స్**
**- ఈ మార్పులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వాలు సిద్ధంగా లేవని వ్యాఖ్య**
**- ప్రపంచ రాజకీయాల్లో భారత్-అమెరికా బంధం కీలకమన్న గేట్స్**

మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కృత్రిమ మేధ (AI) విషయంలో ప్రపంచ దేశాలకు కీలక హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే కొన్ని సంవత్సరాల్లోనే ఏఐ ప్రభావంతో ఉద్యోగ మార్కెట్, ముఖ్యంగా వైట్ కాలర్ రంగం ఊహించని విధంగా మారిపోతుందని, ఈ పెను మార్పులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వాలు సిద్ధంగా లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక ఫోరమ్ (WEF)



సదస్సులో ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో గేట్స్ మాట్లాడారు. “రాబోయే 4 నుంచి 5 ఏళ్లలో వైట్ కాలర్, బ్లూ కాలర్ రంగాల్లో భారీ మార్పులు రానున్నాయి. పెరుగుతున్న అసమానతలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాల్సి ఉంటుంది” అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఏఐ ప్రభావం పరిమితంగానే ఉన్నా, ఈ పరిస్థితి ఎంతోకాలం ఉండదని అన్నారు.
గత సాంకేతిక విప్లవాలతో పోలిస్తే ఏఐ చాలా వేగంగా, లోతుగా సమాజంలోకి చొచ్చుకుపోతోందని గేట్స్ వివరించారు. విద్య, వైద్యం వంటి రంగాల్లో ఏఐతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ, ఉద్యోగ నియామకాలు, ఆర్థిక సమానత్వంపై దాని ప్రభావాన్ని నియంత్రించకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఉద్యోగులకు కొత్త నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడం, పన్నుల విధానాన్ని మార్చడం వంటి అంశాలపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని సూచించారు.

**భారత్-అమెరికా బంధం కీలకం..**
మారుతున్న ప్రపంచ రాజకీయ పరిస్థితుల్లో భారత్-అమెరికా భాగస్వామ్యం ఒక నమ్మకమైన శక్తిగా నిలుస్తుందని గేట్స్ అభిప్రాయపడ్డారు. భారత్ డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఏఐని వేగంగా అందిపుచ్చుకోవడం వంటివి కీలక ప్రయోజనాలని ఆయన కొనియాడారు.

# గ్రీన్‌ల్యాండ్‌పై యూటర్న్... మిత్రదేశాలపై టారిఫ్ లను రద్దు చేసిన ట్రంప్

**- గ్రీన్‌ల్యాండ్ విషయంలో యూరప్ మిత్రదేశాలపై టారిఫ్?ల బెదిరింపు**
**- అనూహ్యంగా వెనక్కి తగ్గి సుంకాల నిర్ణయాన్ని రద్దు చేసుకున్న ట్రంప్**
**- ఆర్కిటిక్ భద్రతపై నాటోతో కీలక ఒప్పందం కుదిరిందని ప్రకటన గ్రీన్‌ల్యాండ్**
**- సార్వభౌమాధికారంపై వెనక్కి తగ్గేది లేదని డెన్మార్క్ స్పష్టీకరణ**

గ్రీన్‌ల్యాండ్‌ను తమ దేశంలో విలీనం చేసుకునే విషయంలో తీవ్రంగా ప్రయత్నించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్యంగా వెనక్కి తగ్గారు. గ్రీన్‌ల్యాండ్‌ను తమకు అప్పగించాలంటూ యూరప్ మిత్రదేశాలను బెదిరించిన ఆయన, ఇప్పుడు తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఆర్కిటిక్ భద్రతకు సంబంధించి నాటోతో ఒక ‘భవిష్యత్ ఒప్పందానికి మార్గం’ సుగమమైందని, ఈ నేపథ్యంలో యూరప్ దేశాలపై విధించాలనుకున్న టారిఫ్?లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనతో నాటో కూటమిలో తలెత్తిన తీవ్ర సంక్షోభానికి తాత్కాలికంగా తెరపడినట్లయింది.
వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ట్రంప్




మాట్లాడుతూ... గ్రీన్‌ల్యాండ్ “హక్కు, టైటిల్, యాజమాన్యం” తమకు కావాలని, అయితే దాని కోసం సైనిక బలగాలను ఉపయోగించబోమని స్పష్టం చేశారు. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా వల్లే యూరప్ నిలబడిందని, దశాబ్దాలుగా తాము చేసిన సాయంతో పోలిస్తే గ్రీన్‌ల్యాండ్‌ను అడగటం చాలా చిన్న విషయమని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ మాటలు నాటో కూటమి పునాదులను కదిలించేలా ఉండటంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది.
ఆర్కిటిక్ మహాసముద్రంలో రష్యా, చైనాల నుంచి ఎదురవుతున్న ముప్పును ఎదుర్కోవాలంటే ప్రపంచంలోనే అతిపెద్ద ద్వీపమైన గ్రీన్‌ల్యాండ్ తమ నియంత్రణలో ఉండటం అత్యవసరమని ట్రంప్ చాలాకాలంగా వాదిస్తున్నారు. ఈ క్రమంలోనే గ్రీన్‌ల్యాండ్‌ను అప్పగించని పక్షంలో డెన్మార్క్‌తో పాటు మరో ఏడు మిత్రదేశాలపై వచ్చే నెల నుంచి 10 శాతం, జూన్ నాటికి 25 శాతం దిగుమతి సుంకాలు విధిస్తామని హెచ్చరించారు.
అయితే, డెన్మార్క్ ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో మొదటి నుంచి గట్టిగా నిలబడింది. అమెరికా భద్రతాపరమైన ఆందోళనలపై చర్చకు సిద్ధమే కానీ, గ్రీన్‌ల్యాండ్ సార్వభౌమాధికారం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. ట్రంప్ బెదిరింపులతో గ్రీన్‌ల్యాండ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ప్రజలకు సూచిస్తూ, ఐదు రోజులకు సరిపడా ఆహారం, నీరు, ఇంధనం వంటి నిత్యావసరాలను నిల్వ చేసుకోవాలని కోరింది. దీంతో అక్కడి ప్రజలు ఆందోళనతో దుకాణాలకు పరుగులు తీశారు.

తాజా పరిణామాలతో ట్రంప్ టారిఫ్?ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నప్పటికీ, ఆర్కిటిక్ ప్రాంతంపై పట్టు సాధించాలన్న ఆయన వ్యూహం మాత్రం మారలేదని విశ్లేషకులు భావిస్తున్నారు. నాటోతో కుదిరిన ఫ్రేమ్‌వర్క్ డీల్ స్వరూపంపై స్పష్టత వస్తేనే ఈ వివాదం పూర్తిగా సద్దుమణిగినట్లు భావించాలని వారు అభిప్రాయపడుతున్నారు.

# వివేకానంద పిలుపు యువతకు ఆదర్శం: పరిజ్ఞేయానందజీ మహారాజ్

## - స్ఫూర్తి ప్రదాతలకు పురస్కార సత్కారం

**భారతీయ వెలుగు ,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
భారతదేశాన్ని ప్రేమించమని వివేకానంద ఇచ్చిన పిలుపు యువత ఆదర్శంగా తీసుకోవాలని,సమాజానికి నిస్వార్థ సేవలు అందించడం ద్వారానే నిజమైన ఆనందం కలుగుతుందని రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ అన్నారు.గురువారం అనపర్తి శ్రీ రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా అనపర్తి వివేకానంద సెంటర్ లో పలువురు ప్రముఖులు ఆయన విగ్రహానికి పుష్పాలు సమర్పించి నివాళు లర్పించారు.అనంతరం అనపర్తి మండలం దుప్పలపూడి ఆర్ వి ఆర్ కన్వెన్షన్ లో సమితి అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన జయంతి సభలో ముఖ్య అతిథి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రచారక్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచానికి జ్ఞాన సంపాదన అందించే ఏకైక దేశం భారతదేశమని యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకుని వికసిత్ భారత్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ మిమ్మల్ని సత్కరించడం అంటే వివేకానందనందుడుని సత్కరించినట్టు భావిస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం ముఖ్య అతిథి అప్పాల ప్రసాద్ ను సత్కరించి, జ్ఞాపిక అందజేశారు.అనంతరం స్వామి వివేకానంద జీవన సాఫల్య 2026 పురస్కార గ్రహీతలు హరియాణ పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపకులు ఎస్ ఎల్ కనకరాజ్ గురు స్వామి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ శాఖ చైర్మన్ వైడి రామారావు, స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ మహారాజ్( శాక్తేయ సంప్రదాయకులు, శ్రీశ్రీశ్రీ అంబాత్రేయ క్షేత్ర వ్యవస్థాపకులు, బిజ్వార్)కు రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ చేతులు మీదుగా పురస్కారాలు అందజేశారు.పురస్కార గ్రహీతలకు ఒక్కొక్కరికి రూ.25 వేలు నగదు, జ్ఞాపిక ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, ప్రముఖ పారిశ్రామికవేత్తలు తేతల ఉపేంద్ర రెడ్డి,మేడపాటి రామలింగారెడ్డి, సత్తి లక్ష్మణ రెడ్డి, సమితి కార్యవర్గానికి చెందిన సత్తి వెంకటరెడ్డి, తేతలి సుందర రామారెడ్డి,ఎం దుర్గాప్రసాద్, తాడి చంద్రశేఖర్ రెడ్డి,లెఫ్ట్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పగటి దొంగ అరెస్ట్.ఏడు తులాల బంగారం స్వాధీనం

**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి జనవరి 22**
పగటిపూట దొంగతనాలు పాల్పడే వ్యక్తిని పట్టుకొని అరెస్టేసినట్లు జహీరాబాద్ పట్టణ ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. గురువారం నాడు హల్గోల్ క్రాస్ రోడ్డు వద్ద మైఫీల్ హోటల్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా రాంనగర్ కు చెందిన ఇర్ఫాన్ అనుమానాస్పద స్థితిలో ఉండడంతో ఆయనను విచారించామన్నారు ఇర్ఫాన్ పగటిపూట ఇళ్లకు తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి దొంగతనాలకు పాల్పడేవారని ఆయన మద్యం సిగరెట్లు గుట్కాలకు అలవాటు పడి జల్సా చేసేందుకు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఎస్సై వివరించారు. ఆయన వద్ద నుండి ఏడు తులాల బంగారం దొంగతనం చేసింది పట్టుకుందామని దీని విలువ 11 లక్షలు ఉంటుందని తెలిపారు. దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని పట్టుకొని దొంగతనం చేసిన సొమ్మును రిక్వేరీ చేసిన ఎసచవతీతీచ వినయ్ కుమార్ ను డి.ఎస్.పి సైదా నాయక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగంలో అభినందించారు. ఈ మేరకు ఇర్ఫాన్ పై కేసు నమోదు చేసి జ్యుడీషియల్ కస్టర్డ్ కి తరలించినట్లు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.






# తెలంగాణ విద్యా వ్యవస్థకు ప్రైవేట్ స్కూల్స్ వెన్నెముక

## - బిస్మార్ట్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నేతల స్పష్టీకరణ

**భారతీయ వెలుగు , హైదరాబాద్, జనవరి 22:**
బిస్మార్ట్ (దీూహీూ) రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ విద్యా వ్యవస్థలో ప్రైవేట్ పాఠశాలల కీలక పాత్ర, విద్యా ప్రమాణాల మెరుగుదల, ఉపాధ్యాయ--విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై విస్తృతంగా చర్చ జరిగింది.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ,
“ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ స్కూల్స్ కూడా తెలంగాణ విద్యా వ్యవస్థకు ప్రధాన స్థంభాలుగా నిలుస్తున్నాయి. బిస్మార్ట్ వంటి సంఘాలు విద్యలో నాణ్యతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి” అని అన్నారు.

**అధ్యక్షులు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ,**
“తెలంగాణ విద్యా వ్యవస్థలో ప్రైవేట్ స్కూల్స్ అనివార్య భాగం. విద్యా నాణ్యత, విద్యార్థుల భద్రత, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం బిస్మార్ట్ నిరంతరం ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ పనిచేస్తుంది” అని స్పష్టం చేశారు.

**బిస్మార్ట్ ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ,**
“రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల సమస్యలను ఏకతాటిపైకి తెచ్చి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో బిస్మార్ట్ ముందుండి పనిచేస్తోంది. విద్యార్థి కేంద్రిత విద్యే మా లక్ష్యం” అని స్పష్టం చేశారు.

**ట్రెజరర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ,**
“విద్యా రంగంలో ఆర్థిక పారదర్శకత, పాఠశాలల స్థిరత్వం కోసం బిస్మార్ట్ క్రమబద్ధమైన విధానాలతో ముందుకెళ్తోంది” అని తెలిపారు.

**రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ,**
“గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకూ నాణ్యమైన విద్య అందించడంలో ప్రైవేట్ స్కూల్స్ పాత్ర అపారం. బిస్మార్ట్ ఆ హక్కుల రక్షణకు కట్టుబడి ఉంది” అని పేర్కొన్నారు.




బిస్మార్ట్ అడ్వైజర్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలకు ఒక బలమైన వేదికగా కొనసాగుతూ, తెలంగాణ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు.

**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి మాట్లాడుతూ,**
“ఉపాధ్యాయుల శిక్షణ, ఆధునిక బోధనా పద్ధతుల అమలుతోనే విద్యా ప్రమాణాలు పెరుగుతాయి. ఈ దిశగా బిస్మార్ట్ నిరంతరం కృషి చేస్తోంది” అన్నారు.

**రంగారెడ్డి జిల్లా ట్రెజరర్ మునిందర్ రావు మాట్లాడుతూ,**
“విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా ప్రైవేట్ పాఠశాలలు పనిచేస్తున్నాయి. వాటికి మార్గదర్శకంగా బిస్మార్ట్ నిలుస్తోంది” అని అన్నారు.
ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన బిస్మార్ట్ ప్రతినిధులు, పలు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ తమ ప్రాంతాల్లోని విద్యా సమస్యలు, పరిష్కార మార్గాలపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

భారతీయ వెలుగు
శుక్రవారం జనవరి 23, 2026

# ఈగో శాటిస్‌ఫేక్షన్ కోసం పార్టీకి చేటు!

కేటీఆర్ రేవంత్ రెడ్డిని తిట్టాలనే తన ఈగో కోసం పార్టీకి చేటు చేస్తున్నట్లుగా స్పష్టంగా కనిపిస్తోంది. రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజమే.. కానీ తిట్లు మాత్రం అసహజం. తెలంగాణ రాజకీయాల్లో గత కొంతకాలంగా బీఆరచవతీతీచస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉపయోగిస్తున్న భాష, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేస్తున్న వ్యక్తిగత దాడులు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కేసీఆర్ శైలిలో కాకుండా, కేటీఆర్ వాడుతున్న లుచ్చా వంటి పదజాలం, ఆవేశపూరిత వ్యాఖ్యలు పార్టీకి మేలు చేయడం కంటే నష్టమే ఎక్కువగా కలిగిస్తున్నాయనే వాదన వినిపిస్తోంది. ప్రజాస్వామ్యంలో విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలి కానీ, అవి స్థాయి దాటినప్పుడు ప్రజల్లో వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉంది.



## ప్రభుత్వంపై పోరాటానికి ఎన్నో అంశాలు

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడటానికి బీఆరచవతీతీచస్ చేతిలో ఎన్నో అంశాలు ఉన్నాయి. గ్యారెంటీల అమలుపై ప్రజల్లో ఉన్న అసహనం, సింగరేణి టెండర్ల వ్యవహారం వంటి సీరియస్ ఇష్యూస్‌ను ఎత్తిచూపడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే అవకాశం ఉంది. అయితే, కేటీఆర్ ఈ అంశాల తీవ్రతను చర్చకు తీసుకురావడం కంటే, వ్యక్తిగత దూషణలకే ప్రాధాన్యత ఇస్తున్నారనిపిస్తోంది. రేవంత్ రెడ్డి హార్వార్డ్ కోర్సు చేయడంపైనా విజ్ఞత కోల్పోయి విమర్శలు చేయడం, విషయాన్ని పక్కదారి పట్టించేలా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. కానీ కేటీఆర్ రేవంత్ రెడ్డిని బూతులు తిడితే తప్ప ప్రశాంతంగా ఉండలేకపోతున్నారు.

## కేసీఆర్ భాష .. అవసరానికి తగ్గట్లుగానే !

గతంలో కేసీఆర్ కూడా ఉద్యమ సమయంలో ఘాటైన మాటలు వాడారు. కానీ ఆయన మాటల్లో ఒక స్పష్టత, ఒక వ్యూహం ఉండేవి. ఆయన వాడిన పదాలు ప్రజల్లో కదలిక తెచ్చాయే తప్ప, అసహ్యం కలిగించలేదు. అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆయన భాష ఒక గీత లోపే ఉండేది. కానీ ఇప్పుడు కేటీఆర్ ఆ గీతను దాటుతున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని ఉద్దేశించి తీవ్రమైన పదజాలం వాడటం వల్ల, ఆ పదాలే హైలైట్ అవుతున్నాయి తప్ప, ఆయన ప్రశ్నిస్తున్న అసలు సమస్యలు మరుగున పడిపోతున్నాయి. రాజకీయాల్లో ఇలాంటివి ఎప్పుడూ విజయం సాధించవు. నిర్మాణాత్మకంగా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టగలగాలి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి బోలెడన్ని అవకాశాలు చేతికందుకూంటే.. బీఆరచవతీతీచస్ నేలపాలు చేసుకుంటోంది. అవసరం లేని ఆవేశంతో బూతులు తిట్టి .. కేటీఆర్ ఆ టాపిక్స్ తీవ్రతను తగ్గిస్తున్నారు.

## ప్రతీది ఓట్ల లెక్కలు వేసుకుంటేనే రాజకీయం

రాజకీయాల్లో విజయం సాధించాలంటే కేవలం ఆవేశం సరిపోదు, ఆలోచన కూడా కావాలి. ఎదుటివారిని తిట్టడం ద్వారా వారిని తగ్గించలేరు, పైగా అది వారికి సానుభూతిని కలిగించవచ్చు. కేటీఆర్ తన విమర్శలను ప్రజా సమస్యల వైపు మళ్ళించి, తండ్రి నేర్పిన రాజకీయ చాణక్యాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో, ఈ తరహా 'బూతుల రాజకీయం' కాంగ్రెస్‌కు అస్త్రంగా మారి, బీఆరచవతీతీచస్ ప్రతిష్టను మరింత దిగజార్చే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి తిడుతున్నారని ఆయనను అంత కంటే ఘోరంగా తిడితే.. ఇద్దరికీ తేడా ఉండదు. బహుశా అదే కాన్సెప్ట్ తో రేవంత్ రెచ్చగొడుతున్నారేమో కానీ.. ఆ ట్రాప్ లో పడకుండా.. ప్రజలను బట్టి రాజకీయాలు చేయాల్సింది కేటీఆరే. మరి ఎప్పటికి నేర్చుకుంటారో అనేది హార్డ్ కోర్ బీఆరచవతీతీచస్ క్యాడర్ ఆవేదన.

## మొక్కు చెల్లించుకున్న ఎల్లంకి వెంకటేష్ గౌడ్

**భారతీయ వెలుగు జనవరి 22**
**సంస్థాన్ నారాయణపురం**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో సర్వేల్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో చిలకరాజు చందన రాజు గెలవాలని సర్వేల్ గ్రామస్తులు,సాక్షి గణపతి టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత యల్లంకి వెంకటేష్ గౌడ్,స్నేహితులు శ్రీ అందోల్ మైసమ్మ అమ్మవారి ని మొక్కారు.ఈ నేపథ్యంలో సర్పంచ్ గా గెలిపించిన సందర్భాన అట్టి మొక్కు ను శ్రీ ఆందోల్ మైసమ్మ అమ్మవారి ని దర్శించుకొని ప్రత్యక పూజలు చేసి,అనంతరం 101 కొబ్బరికాయ లు కొట్టి మొక్కు ని ముక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేల్ గ్రామానికి సర్పంచ్ గా గెలిచిన చిలక రాజు చందన రాజు కి శుభాకాంక్షలు తెలియజేసి గ్రామాభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లంకి వెంకటేష్ గౌడ్,బిళ్ళ కంటి సుధీర్,కస్తూరి లింగస్వామి,పాపగళ్ళ మహేష్,చిలివేరు శివ,పిట్టల కృష్ణ,ఉప్పు చిన్న కృష్ణ,తదితరులు,పాల్గొన్నారు.

## శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయం 27 వ వార్షికోత్సవం

» శ్రీశ్రీశ్రీ భావన ఋషి,భద్రావతి వారల కల్యాణోత్సవ ఆహ్వానం

**భారతీయ వెలుగు జనవరి 22 సంస్థాన్ నారాయణపురం**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయం 27వ వార్షికోత్సవ శ్రీ శ్రీ శ్రీ భావన ఋషి , భద్రావతి దేవిల కళ్యాణం జరుగును.ఇందులో భాగంగా ప్రతిరోజు స్వామివారికి పూజలు,యజ్ఞయాగాలు,25.01. 2026 ఆదివారం రోజున గత 7 సంవత్సరాలుగా శ్రీ నాంపల్లి మహేష్ , విముల దంపతులు.కుమారుడు రీషి కుమార్,కూతురు రీతు శ్రీ.వారు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.తదుపరి రాత్రి 7 గంటలకు శ్రీ శ్రీ శ్రీ భావన ఋషి , బద్రావతి వారల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగును కావున భక్త మహాశయులంతా ఈ జాతరలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి,స్వామివారి ఆశీస్సులను తీసుకొని విజయవంతం చేయాలని కోరారు శ్రీ మార్కండేశ్వర దేవాలయం అధ్యక్షులు సుర పెల్లి కుచేలు,దేవాలయ కమిటీ వారు.ఈ కార్యక్రమంలో చెరుపల్లి లక్ష్మయ్య,మిరియాల రాజరత్నం,గుర్రం వెంకటేశం,ఏలే నరసింహ,చిలుకూరి శ్రీనివాస్,మాకం శ్రీనివాసులు,కర్ణాటి నవీన్ కుమార్,మాకం యాదగిరి,దోర్నాల అంజయ్య,గంజి రాములు,పున్న విజయ్ కుమార్,మాకం రామకృష్ణ,సూరపల్లి రాములు,సింగం బిక్షపతి,సూరపల్లి జవహర్,తదితరులు,పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి రిమాండ్?

**గజ్వేల్ జనవరి 22, భారతీయ వెలుగు**

దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని రిమాండ్? చేసిన ట్లు తొగుట సీఐ ఎస్.కె లతీఫ్ తెలిపారు ఆయన తెలిపిన వివరాల మేరకు ఈ నేల 3 రోజు న తిమ్మకపల్లి గ్రామంలో శివోల్ల రమేష్ ఇంట్లో బీరువా తాళం పగులగొట్టి 50,000 రూపాయలు పోయాయని పోలీస్? స్టేషన్?లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపటగా గురువారం తిమ్మకపల్లి గ్రామం బస్టాం డ్ లో కొల్ల రాజు అనే వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకొని విచా రించగా
50.000 వేల రూపాయలు చోరీకి పాల్పడ్డ ట్లు నిందితుడు కొల్ల రాజు ఒప్పుకొన్నట్లు సీఐ ఎస్.కె లతీఫ్ తెలిపారు అతని వద్ద 50.000 వేల రూపాయలు రికవరీ చేసి నిందితుడిని గురువారం రిమాండ్? చేసినట్లు సీఐ లతీఫ్ తెలిపారు కేసులో నిందితుడిని పట్టుకోవడంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పట్టుకోవడంలో బాగా పనిచేసిన గజ్వేల్ ఏసీపి నర్సింలు తొగుట సిఐ ఎస్.కె లతీఫ్, రాయపోల్ ఎస్సై మానస, సిద్దిపేట కమీషనర్ సాదన రష్మీ పెరుమాళ్ అభినందించారు

## పల్లెపహాడ్ లో బిఆరచవతీతీచస్ పార్టీ జెండా ఆవిష్కరణ

» మున్సిపల్ ఎన్నికల్లో బిఆరచవతీతీచస్ విజయం ఖాయం
» 8 వ వార్డు బిఆరచవతీతీచస్ అధ్యక్షులు సింగరమైన నాగరాజు

**గజ్వేల్ జనవరి 22, భారతీయ వెలుగు**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరచవతీతీచండచవతీతీచర్ కాలనీ పల్లెపహాడ్ 8వ వార్డులో వార్డు అధ్యక్షుడు సింగరమైన నాగరాజు ఆధ్వర్యంలో బిఆరచవతీతీచస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎనిమిదవ వార్డు ఇన్చార్జ పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, రాయవరం సర్పంచ్ రమేష్ గౌడ్, చిన్న కృష్ణాపురం మాజీ సర్పంచ్ కే కనకయ్య, రాయవరం మాజీ సర్పంచ్ గణేష్, సీనియర్ నాయకులు గౌటి సంపత్, రిప్పల స్వామి, అంబటి బాలచందర్ గౌడ్, గ్రామ మాజీ జెడ్పిటిసి రాములు మాజీ సర్పంచ్ మల్లేశం గౌడ్, తాజా మాజీ సర్పంచ్ నంద్య, బిఆరచవతీతీచస్ పార్టీ సీనియర్ నాయకులు కనకయ్య, కొమ్ము నరేష్ యాదవ్ గుగ్గులోతు శివకుమార్ తదితరులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్ చైర్మన్ పీఠాన్ని మరోసారి బిఆరచవతీతీచస్ కైవసం చేసుకోబోతుందని ధీమా వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అద్భుతమైన అభివృద్ధి కేవలం కేసీఆర్ హయాంలోనే సాధ్యమైందని, ఈ అభివృద్ధిని చూసి బిఆరచవతీతీచస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు గడిచినా, రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయింది. కాంగ్రెస్ వైఫల్యాలను గమనిస్తున్న ప్రజలు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆరచవతీతీచస్ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక మేట్టెలు కాపాడే భాధ్యత అధికారులదే

**– వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**భారతీయ వెలుగు :వికారాబాద్, ప్రతినిధి, జనవరి:22,**

వికారాబాద్ జిల్లా లో ఇసుక అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందిగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.గురువారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా ఎస్పి స్నేహ మెహర లతో కలిసి ఏం పి డి ఓ లు, తహసిల్దార్ల కు విడియో కాన్ఫరెన్సు సంబంధిత అధికారులతో ఇసుక రవాణా పై సమావేశము నిర్వహించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మ్యానువల్ ఇసుక అక్రమ రవాణా ను అరికట్టాలని, అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా జరిగితే వాహనాన్ని సీజ్ చేసి ఫైన్ వేయాలని అధికారులకు ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం ఏర్పడుతుందని, ఇసుక అక్రమ



రవాణా ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్దేశించిన పరిమితులను మించి నదులు, వాగులు, చెరువులు, సముద్ర తీర ప్రాంతాల నుండి ఇసుకను తవ్వి తరలించడం. ఇది పర్యావరణానికి, సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. ఆన్లైన్ పర్మిషన్ తో రవాణా జరగాలి, జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ, పంచాయతి రాజ్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్ శాఖల సమన్వయంతో జాయిశీట్ ఇన్స్పెక్షన్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు.జిల్లా ఎస్పి స్నేహ మెహర మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయము తో ఇసుక అక్రమ రవాణా ను అరికట్టాలన్నారు. ఆన్లైన్ పద్ధతి ద్వార బుక్ చేసుకోవాలని, పోలీస్ పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. అనంతరం స్కూల్స్ లో నిర్మాణం లో ఉన్న టాయిలెట్స్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలనీ తహసిల్దార్ల కు ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న భూభారతి దరకస్తులను క్లియర్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మండలం వారిగా ఏ మండలం లో ఎన్ని పెండింగ్ ఉన్నవని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఇంచార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) రాజేశ్వరి, జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, ఎడి మైన్స్ సత్యనారాయణ , ట్రాన్స్ పోర్ట్ అధికారి వెంకట్ రెడ్డి , డి సెక్షన్ సుపరిండెంట్ మునీర్, ఇడిఎం మహమూద్, తహసిల్దార్లు, ఏంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడతాం: మాజీ ఎమ్మెల్యే సత్తి

– పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే పిలుపు

**భారతీయ వెలుగు ,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**

పార్టీ గత వైభవానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా, కుట్రలు కుతంత్రాలు పన్నినా ప్రజల ఆశీర్వాదం,దైవ అనుగ్రహం మనకు ఉన్నంత కాలం మనల్ని ఎవరూ ఏమీ చేయలేరని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.గురువారం అనపర్తి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి



సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశంలో ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ, రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరు శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు గుబ్బల తులసి కుమార్, రాజమహేంద్రవరం సిటీ, గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకులు అద్దంకి ముక్తేశ్వరరావు ప్రసంగించి కూటమి ప్రభుత్వ లోపాలు, ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత, పార్టీ బలోపేతానికి కృషి పై వివరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ జిల్లాలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీల ఏర్పాటు ప్రక్రియలో అనపర్తి నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు.పార్టీ శ్రేణుల అంకిత భావం,నిరంతరం కృషే దీనికి కారణమని ఆయన అన్నారు.ఇకపై కూడా ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ ప్రజా సమస్యలపై సాగే పోరాటంలో కూడా నియోజకవర్గం ముందుండాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్ష వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలు గుర్తించారని తగిన సమయంలో తగిన రీతిలో ప్రజలే బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే సత్తి పేర్కొన్నారు.ఈ సమావేశంలో పార్టీలో రాష్ట్ర, నియోజకవర్గ,మండల స్థాయిలో వివిధ విభాగాల్లో పదవులు పొందిన నేతలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## సాంకేతికతను మంచిని పెంచుటకు వినియోగించండి

– కలెక్టర్ ప్రతీక్ జైన్

**భారతీయ వెలుగు : వికారాబాద్, ప్రతినిధి, జనవరి:22,**

విద్యార్థులు ఇంటర్ నెట్ ను సాంకేతిక తను మంచి పనులకు ఉపయోగించి విద్యా వ్యవస్థ ను బలోపేతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము వికారాబాద్‌లోని బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్‌తో వినూత్న కార్యక్రమం పై ప్రత్యేక ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలోని రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ (రియా) కార్యక్రమాని కి ముఖ్య అతిదిగా హాజరై జ్యోతి ప్రజల్వన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రియా కార్యక్రమం ద్వారా సోహం అకాడమీ ఇప్పటి వరకు వికారాబాద్ జిల్లాలో 15 పాఠశాలల్లో రోబోటిక్స్ వర్క్‌షాప్?లను విజయవంతంగా పూర్తి చేసింది. వాటిలోంచి 5 పాఠశాలలను ఎంపిక చేసి, ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేటట్లు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ వినూత్న నమూనాలు (ఇన్నోవేషన్



మోడల్స్) ప్రదర్శించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల సందర్శన జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఆవిష్కరణ లో స్పీడ్ మానిటరింగ్ సిస్టమ్ ఫర్ సిటీ రోడ్స్, స్మార్ట్ గ్రేయిన్ ప్రొటెక్షన్ సిస్టమ్ వంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నగర రహదారులపై వేగ నియంత్రణతో ప్రమాదాలను తగ్గించే విధానం, అలాగే ధాన్యాన్ని తేమ, పురుగుల నుంచి రక్షించే విధానాన్ని విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి, వారు రూపొందించిన నమూనాలను పరిశీలించి, వారి సృజనాత్మకతను ప్రాక్టికల్ అవగాహనను ఈ సందర్భంగా ప్రశంసించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు, సాంకేతికతను మంచి పనులకు, వాస్తవ జీవిత సమస్యల పరిష్కారానికి



ఉపయోగించాలనే ఉత్సాహాన్ని కలిగించారు. ఈ ప్రత్యేక పరస్పర సమావేశంలో 50 నుంచి 70 మంది విద్యార్థులు చురుకుగా పాల్గొని, రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ కార్యక్రమం వల్ల తమలో వచ్చిన ఆత్మవిశ్వాసం, జట్టు పని నైపుణ్యాలు, సమస్యల పరిష్కార సామర్థ్యం గురించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రేణుకా దేవి, సోహం అకాడమీ ప్రత్యేక అతిథిగోపీ ఉడురు, సోహం అకాడమీ వ్యవస్థాపకులు సహదేవ్ కొమరగిరి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జేశ్వంత్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇన్?చార్జీలు, ఇన్నోవేషన్ క్లబ్ విద్యార్థులు హాజరయ్యారు.
పాల్గొన్న పాఠశాలలు
జెడ్ పి హెచ్ ఎస్ (బాలుర, భాలికల), వికారాబాద్,
జెడ్ పి హెచ్ ఎస్, కొత్తగడి,
కెజీబీవీ, వికారాబాద్
ఎస్ ఎల్ భి టి జి ఆర్ ఎస్ (బాలికల), ఎన్నెపల్లి పాఠశాల ల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రస్తుతం రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లాల్లో అమలులో ఉంది. సోహం అకాడమీ మహారాష్ట్ర, జార్ఖండ్, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ కార్యక్రమాలను అమలు చేసింది. మొత్తం 599 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 1,04,391 మంది విద్యార్థులు లాభం పొందారు.
విద్యార్థుల్లో వినూత్నతను మరింత ప్రోత్సహించేందుకు, ఫిబ్రవరి 28న హైదరాబాద్‌లో సోహం అకాడమీ 5వ వార్షిక రోబోటిక్స్ ప్రదర్శన (అన్వల్ రోబోటిక్స్ ఎగ్జిబిషన్) నిర్వహించనుంది. ఈ ప్రదర్శనలో వివిధ జిల్లాల విద్యార్థులు తమ రోబోటిక్స్, ఇన్నోవేషన్ ప్రాజెక్టులను ప్రదర్శించనున్నారు.
ఈ ప్రత్యేక పరస్పర సమావేశం ద్వారా జిల్లా పరిపాలన, పాఠశాలలు, సోహం అకాడమీ కలిసి భవిష్యత్‌లో విద్యార్థులను సిద్ధం చేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు..

## మాటలకంటే చర్యలతోనే ప్రజల సమస్యలకు పరిష్కారం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

– ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం -- దుండిగల్ మున్సిపాలిటీలో నేతలతో సమావేశంలో స్పష్టం

**దుండిగల్ జనవరి 22: (నేటి తరం);**

ప్రజల సమస్యలను మాటలకే పరిమితం చేయకుండా, కార్యాచరణతోనే పరిష్కరిస్తామని మేడ్చల్ జిల్లా బీఆరచవతీతీచస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్ కార్యాలయంలో ఆయనను నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాలనీల్లోని మౌలిక సదుపాయాలు, తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, విద్యుత్ సమస్యలు తదితర ప్రజా సమస్యలను నేతలు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై శంభీపూర్ రాజు సానుకూలంగా స్పందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే రానున్న రోజుల్లో నియోజకవర్గంలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా కార్యక్రమాల్లో పాల్గొనాలని నేతలు, కార్యకర్తలను ఆయన ఆహ్వానించారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజలకు మరింత చేరువయ్యేలా సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు.ఈ సమావేశం ద్వారా ప్రజా సమస్యలపై అవగాహన పెరగడంతో పాటు, పరిష్కార దిశగా స్పష్టమైన కార్యాచరణకు బాటలు వేసినట్లు స్థానిక నేతలు అభిప్రాయపడ్డారు.

భారతీయ వెలుగు
శుక్రవారం జనవరి 23, 2026

# విద్యార్థులుఅందమైన చేతిరాతను ఎలా వ్రాయాలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించిన ప్రముఖ చేతి రాత నిపుణుడు ఎజాస్ హమ్మద్

– పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 22**

అందమైన చేతిరాత అందరి విద్యార్థులకు సాధ్యమేని ప్రముఖ చేతిరాత నిపుణుడు సిద్ధిపేట ఎజాస్ అహ్మద్ తెలియజేశారు

గురువారం నాడు వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి పాఠశాలలో విద్యార్థులకు అందమైన చేతిరాత ఎలా రాయాలో ప్రత్యేక శిక్షణ శిబిరకార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఏజాస్ అహ్మద్ మాట్లాడుతూ రాత బాగుంటే మనుగడ కూడా బాగుంటుందని, తలరాతను మార్చడం కష్టం కావచ్చు కానీ చేతిరాతను మార్చుకోవడం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాత వాయించడం సులభమే. చదవటం ఎంత



ముఖ్యమో తప్పులు లేకుండా అక్షరాలురాయడం కూడా అంతే ముఖ్యమని, సులభ పద్ధతులలో అందమైన చేతిరాత నేర్పేందుకు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఈ శిక్షణ దోహదపడుతుందని, తనపై తనకు నమ్మకం ఏర్పడడానికి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడానికి చేతిరాత చేయూతనిస్తుందని ఎజాస్ అహ్మద్ తెలియడం జరిగింది. విద్యార్థులకు ఆత్మ విశ్వాసంగాఆలో చించిస్వీయ క్రమశిక్షణ పెంపొదింప చేస్తుంది. అందుకే విద్యార్థి విద్యార్థులు తొలి దశలోనే అందంగా రాయడం నేర్పించడం అవసరం అని తెలుగుతోపాటు హిందీ ఆంగ్ల భాషను కూడా ఎలా అందమైన దస్తూరి తో వ్రాయాలో, ఏజాస్ అహ్మద్ విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు వెల్దుర్తి మండల కేంద్రంలోని ఉన్న జిల్లా ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సాంబయ్య వారి సిబ్బంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులకు పాఠ్యాంశాలు చెప్పడంలో వారు ఎంతో కృషి చేస్తున్నారని వారు విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యాంశం సారాంశాలను చెప్పడంతోనే కాకుండా విద్యార్థులు విద్యార్థులకు సరైన విచారణతో రాతను కూడా సరిగా వ్రాయాలని వారు విద్యార్థిని విద్యార్థులకు నిత్యం పిలుపుతూనే ఉన్నామని నేడు వెల్దుర్తి మండల కేంద్రంలో ఉన్నటువంటి జిల్లా ఉన్నత పాఠశాల మెదక్ జిల్లాలోని పేరు ప్రఖ్యాతలను సంపాదించుకుందని ఆయన తెలియజేశారు వెల్దుర్తి లో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో కాకుండా క్రీడల్లో జిల్లా స్థాయి కాకుండా రాష్ట్ర స్థాయి కూడా చదువులో కూడా ముందు ఉండి జిల్లాలోనే ప్రథమ ద్వితీయ స్థానాలను సంపాదించుకున్నారు అంటే వెల్దుర్తి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులే కారణమని చెప్పుకోవడానికి నిదర్శనమని జిల్లాలోని వెల్దుర్తి పాఠశాల అంటే ఒక గొప్ప గౌరవం ఉన్నదని ఇక్కడ చేస్తున్నటువంటి ఉపాధ్యాయ విధి నిర్వహణ చేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తులో బాగుపడలని వారు సరైన సమయం పాలన పాటిస్తూ పాఠశాలకు వస్తూ తమ విధి నిర్వహణను నిర్వహించడంలోని ఒక గొప్పతనం ఉన్నదని వెల్దుర్తి మండల కేంద్ర విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రుల సహకారం వారికి ఉన్నదని మునుముందు కూడా రానున్న రోజుల్లో విద్యార్థులు విద్యార్థుల భవిష్యత్తు కోసం అందరూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రస్తుతం ఉన్న వెల్దుర్తి పాఠశాల పేరును నిలబెట్టే విధంగానే తమ సిబ్బంది పనిచేస్తుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ప్రజా ఉన్నత పాఠశాల ప్రధానోఉపాధ్యాయులు సాంబయ్య వెల్దుర్తి మండల విద్యాధికారి సీతారాం ఉపాధ్యాయులు వెంకట స్వామి, నవనిత, శ్రీనివాస్,నర్సింహా రెడ్డి, పద్మజ, అర్చన, అమూల్య, ఖదీర్,సునీత, వాణిశ్రీ, శైలజ,విజయ్ మోహన్,రాధిక, వెంకటరెడ్డి,రేణుక, రాము, చార్లెస్,ధనరాజ్ లు పాల్గొన్నారు

# క్రీడలతో మానసిక ఉల్లాసం

– సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్
– కోర్టులో న్యాయవాదుల క్రీడలను ప్రారంభించిన జడ్జీలు

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు ఆరోగ్యవంతంగా ఉంటామని వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ అన్నారు. గురువారం వేములవాడ కోర్టులో న్యాయవాదులకు సంబంధించిన చెస్, క్యారం క్రీడలను జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ ప్రతినిత్యం కేసులతో ఒత్తిడికి గురయ్యే న్యాయవాదులకు క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ, అడిషనల్ పీపీ అవధూత రజినీకాంత్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, మహిళా రిప్రజెంటివ్ జక్కుల పద్మ సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు అయిన ఎలకపల్లి గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 22**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లోని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం నూతన గ్రామ పంచాయతీల ఏర్పాట్లు భాగంగా ఎలకపల్లి గ్రామ పంచాయతీ నూతనంగా ఏర్పాటు కావడంతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలుక పల్లి గ్రామంలో సరియైన సౌకర్యాలు లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ నాయకుల సహకారంతో ఎలకపల్లి గ్రామ ప్రజలు కోరిక మేరకు నూతనంగా గ్రామపంచాయతీ ఏర్పాటు కావడంతో గత స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా



గెలుపొందిన పావని శివలింగం కాంగ్రెస్ పార్టీ నాయకుల అభ్యర్థన కోరిక మేరకు ఎలుకపల్లిలో నూతన గ్రామ భవనాన్ని నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు అధిష్టానానికి తెలపడంతో అతి తొందర్లోనే ఎలుకపల్లి గ్రామానికి గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని చేపట్టాలని గురువారం నాడు గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన నిర్వహించడం జరిగిందని జిల్లా పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి తలారి మల్లేష్ మాజీ సొసైటీ డైరెక్టర్ కిష్టా గౌడ్ మంగళపర్తి మాజీ సర్పంచ్ బాలయ్య గారి రామకృష్ణారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నంబూద్రి ఎలుక పల్లి ఉప సర్పంచ్ పవన్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పారిశుద్ధ కార్మికులకు హ్యాండ్ గ్లౌస్ లు పంపిణీ



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 22:**

రామగుండం పట్టణంలో పారిశుద్ధ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న 30 మందికి పల్లికొండ రాజేష్ అధ్వర్యంలో మజీద్ టర్నింగ్ ఏరియాలో భరోసా స్వచ్ఛంద సంస్థ సహకారంతో పలువురు పుర ప్రముఖుల మధ్య ప్రముఖ జర్నలిస్ట్ కోల లక్ష్మణ్ తో కలిసి కార్మికులు చెత్తాచెదారాన్ని చేతులతో ఏరివేస్తున్న వైనాన్ని గమనించి వారి చేతులకు రక్షణ ఉండేలా పల్లికొండ రాజేష్ హ్యాండ్ గ్లౌస్ లు అందజేశారు. ఈ సందర్భంగా కోల లక్ష్మణ్ మాట్లాడుతూ కార్మికులు నగరాన్ని పరిశుభ్రంగా తీర్చి దిద్దుతూ వారి ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా వారు అలుపెరుగని శ్రమ పడుతున్నారని, నగర ప్రజానీకాన్ని తమ పిల్లలుగా నగరాన్ని తమ ఇంటిగా భావించి శక్తికి మించి శ్రమిస్తున్నారని వారు పడుతున్న కష్టానికి తగిన విధంగా గౌరవ వేతనం లభించాలన్నారు. పల్లికొండ రాజేష్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు ఎండనకా వాననకా చలనక అందరికీ ఉదయం 4 గంటల నుండి మొదలు సాయంత్రం 5 గంటల వరకు అలుపెరుగని పనిచేస్తున్నారని వారి సేవలు వెలకట్టలేనివని వారి చేతులతో చెత్త చెదారాన్ని ఏరివేయడం తద్వారా వారికి రక్షణగా ఉండేందుకు హ్యాండ్ గ్లౌజులు భరోసా సంస్థ నిర్వాహకులు నసీమ సహకారంతో ప్రముఖుల మధ్య అందజేయడం చాలా ఆనందంగా ఉందని, పారిశుద్ధ కార్మికుల సేవలు అమూల్యమైన వని వారు నిత్యం చేసే పనుల వల్లనే నగరమంతా స్వచ్ఛ రామగుండంగా ఉంటుందని, ఇంత మంచి కార్యక్రమానికి పిలవగానే విచ్చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# భద్రంగా..బాధ్యతతో వాహనాలు నడపాలి

» ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
» వేములవాడలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు
» హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

ప్రతి వాహనదారుడు తమ వాహనాన్ని భద్రంగా, బాధ్యతతో నడపాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల (సడక్ సురక్ష అభియాన్) కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో గురువారం జిల్లా రవాణా శాఖా ఆద్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే హాజరై ప్రారంభించారు. ట్రాఫిక్ సిగ్నల్ రంగులలాగా సిద్ధం చేసిన బెలూన్లను, శాంతి కపోతాలను ఎగురవేసారు. రోడ్డు భద్రతకు సంబంధించిన స్టిక్కర్లను వాహనాలకు అతికించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని



సూచించారు. రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే ఆ కుటుంబం చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని వివరించారు. ప్రతి వాహనదారుడు ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ట్రాక్టర్ డ్రైవర్లు జాగ్రతగా నడపాలని పేర్కొన్నారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ కు వచ్చే రహదారులకు మరమ్మత్తు చేయిస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని, హెల్మెట్ ధరించని వారికి పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా పెట్రోల్ పోయవద్దని కోరారు. శివరాత్రి సందర్భంగా ఆటో డ్రైవర్లు వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికులు, భక్తులను క్షేమంగా గమ్యం చేర్చాలని సూచించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వాహనాలు అతివేగంగా నడపవద్దని, మొబైల్ చూస్తూ వాహనాలు నడపవద్దని, స్కూల్ ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులను తీసుకువెళ్ళవద్దని సూచించారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులు, ఆటో వారికి ఇబ్బంది అవుతుందని తెలిపారు. నో హెల్మెట్.. నో పెట్రోల్ జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించి నివారణకు కృషి చేస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని మొదటి గంటలో దవాఖానకు తరలించిన వారికి రహవీర్ పథకం కింద రూ.25 వేల ఆర్థిక సహాయం అందిస్తామని వెల్లడించారు. ఎస్పీ మహేష్ బీ గితే మాట్లాడుతూ హై స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. పరిమితికి మించి ప్రయాణీకులను వాహనాల్లో తీసుకువెళ్ళవద్దని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల, రోడ్డు ప్రమాదాల సమాచారం ఆటో డ్రైవర్లు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాభాయి, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఎంవీఐ వంశీధర్, ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కనికరపు రాకేశ్, సిరిసిల్ల, వేములవాడ డిపో మేనేజర్లు ప్రకాష్ రావు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పటాన్ చెరు బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**



సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఇస్నాపూర్, గుమ్మడిదల మున్సిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎర్రోల శ్రీనివాస్, ఆదర్శ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గడీల శ్రీకాంత్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, సోమి రెడ్డి, మాద్రి పృథ్వీరాజ్, శ్రీధర్ చారి, మెరాజ్ ఖాన్, చిన్నా తదితరులతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బోళ్ల స్వామి రాధిక

– నిస్వార్థ సేవతో ప్రజల హృదయాలు గెలుస్తా -- రాధిక

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట:**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బోళ్ల స్వామి రాధిక ఎన్నికల బరిలో నిలవడం రాజకీయ వర్గాల్లోనే కాకుండా వార్డు ప్రజల్లోనూ విశేష చర్చకు దారితీస్తోంది. ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధత, అభివృద్ధి పట్ల ఉన్న దృష్టితో ఆమె రాజకీయ రంగ ప్రవేశం చేయడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఈ సందర్భంగా బోళ్ల స్వామి రాధిక మాట్లాడుతూ, రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి వచ్చినప్పటికీ, పదవి కోసం కాకుండా



ప్రజల కోసం సేవ చేయాలనే తపనతోనే తాను ఎన్నికల బరిలోకి దిగినట్లు తెలిపారు. 13వ వార్డు ప్రజలు తనను తమ ఆడబిడ్డగా భావించి ఆశీర్వదించి ఒక్క అవకాశం కల్పిస్తే, నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు.

ప్రజల సమస్యలే తన అజెండా అని, తాగునీటి సమస్య, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యం, వీధి దీపాలు, పేదల సంక్షేమం వంటి మౌలిక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆమె తెలిపారు. వార్డులో ఏ సమస్య ఉన్నా ప్రజలు నేరుగా తనను సంప్రదించే విధంగా 24 గంటలు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

స్వార్థ రాజకీయాలకు, కుటిల రాజకీయాలకు దూరంగా ఉంటూ, పార్టీలకు అతీతంగా వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని రాధిక పేర్కొన్నారు. ప్రజల నమ్మకమే తన బలం అని, ప్రజల మన్ననలే తన విజయం అని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ముందుండి, అవసరమైన చోట అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి పనులు చేయించడంలో వెనుకాడబోనని ధీమా వ్యక్తం చేశారు.

మెరుగైన సమాజం నిర్మాణమే తన లక్ష్యమని, మహిళలు, యువత, వృద్ధులు, పేదలు అందరికీ అండగా నిలుస్తానని ఆమె తెలిపారు. "మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే, మీ సేవకురాలిగా మీ మధ్యనే ఉంటూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను" అని బోళ్ల స్వామి రాధిక చేతులెత్తి

# 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పంతాటి రవీందర్

- నిస్వార్థ సేవతో ప్రజల మధ్యే ఉంటా
- పంతాటి రవీందర్



**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట:**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుర్గా కాలనీ 7వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పంతాటి రవీందర్ ఎన్నికల బరిలో నిలవడం రాజకీయ వర్గాలతో పాటు వార్డు ప్రజల్లోనూ విస్తృత చర్చకు దారితీస్తోంది. ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, అభివృద్ధి పట్ల ఉన్న స్పష్టమైన దృష్టితో రాజకీయ రంగ ప్రవేశం చేయడం ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.
ఈ సందర్భంగా పంతాటి రవీందర్ మాట్లాడుతూ, సీనియర్ జర్నలిస్టుగా అనేక సంవత్సరాలుగా అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయంతో పని చేస్తూ, ప్రభుత్వపరంగా గానీ రాజకీయపరంగా గానీ ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రజల గొంతుకగా నిలిచానని తెలిపారు. రాజకీయ నేపథ్యం ఉన్నప్పటికీ పదవుల కోసం కాకుండా, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాను ఎన్నికల బరిలోకి దిగినట్లు స్పష్టం చేశారు.
7వ వార్డు ప్రజలు తనను బిడ్డగా, అన్నగా, తమ్ముడిగా భావించి ఒక్క అవకాశం కల్పిస్తే, నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలే తన అజెండా అని, తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యం, వీధి దీపాలు, పేదల సంక్షేమం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి రాజీపడకుండా పని చేస్తానని తెలిపారు.స్వార్థ రాజకీయాలు, కుటిల రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటూ, పార్టీలకు అతీతంగా వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని పంతాటి రవీందర్ స్పష్టం చేశారు. ప్రజల నమ్మకమే తన బలం అని, ప్రజల ఆశీర్వాదమే తన విజయం అని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో ముందుండి, అవసరమైన చోట అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి పనులు చేయించడంలో వెనుకాడబోనని ధీమా వ్యక్తం చేశారు.
మెరుగైన సమాజ నిర్మాణమే తన జీవిత లక్ష్యమని, మహిళలు, యువత, వృద్ధులు, పేదలు అన్నివర్గాల ప్రజలకు అండగా నిలుస్తానని తెలిపారు.
"మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే, మీ సేవకుడిగా మీ మధ్యనే ఉంటూ 7వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తాను" అని పంతాటి రవీందర్ ప్రజలను కోరారు.
**-- మీ శ్రేయోభిలాషి**
**పంతాటి రవీందర్**

# నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

» **మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు**
» **మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్**



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 22**
మెదక్ జిల్లా గురువారం నాడు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు నర్సాపూర్ మున్సిపల్ లో షాప్ టు షాప్ ప్రచారం చేయడం జరిగింది. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ నర్సాపూర్ లో ఎన్నికలు జరిగిన ప్రతి సారి రెండు కుటుంబాలకే పరిమితం అయిందని. అయిన నర్సాపూర్ మున్సిపాలిటీ ఏమి కూడా అభివృద్ధి జరగలేదు అందుకని ఈ నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటే కేంద్రం ప్రభుత్వం ద్వారా నర్సాపూర్ మున్సిపల్ అభివృద్ధి పదంగా ముందుకు సాగుతుందని. నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లకు కార్యకర్తలకు నేను తెలియజేయుచున్నానుఎం అనగా అందరూ కష్టపడితేనే నర్సాపూర్ మున్సిపల్ బిజెపి కైవసం చేసుకుంటాం అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి భుచ్చేష్ యాదవ్ రాజేందర్ జిల్లా కార్యదర్శి బాదే బాలరాజు జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ మాజీ కౌన్సిలర్ ఎరుకల యాదగిరి మాజీ అసెంబ్లీ కన్వీనర్ రమణ రావు ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్ గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కవిత రెడ్డి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాదాస్ రాణి పట్టణ ప్రధాన కార్యదర్శులు సంగసని రాజు రామ్ రెడ్డి బీజేపీ నాయకులు మహేందర్ ప్రేమ్ యాదవ్ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..

# హత్య కేసులో నిందితుల అరెస్టు, రిమాండ్

- వేములవాడ ఏఎస్పి రుత్విక్ సాయి



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 13న జరిగిన హత్య కేసులో నిందితులను గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని వేములవాడ ఎస్పి రుత్విక్ సాయి తెలిపారు. గురువారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో హత్యకు సంబంధించిన వివరాలను ఏఎస్పీ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న కోలకాని సతీష్ అనే వ్యక్తి తీవ్ర గాయాలతో వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, అక్రమ సంబంధం అనుమానంతో బోయిన్పల్లి మండలం తిప్పాయపల్లి గ్రామానికి చెందిన ఉమ్మరెడ్డి కృష్ణ అలియాస్ రాజు,పెంట సుదర్శన్ అలియాస్ సురేష్, మ్యాకల వేణు అనే నిందితులు కొలకాని సతీష్ తో కలిసి మద్యం సేవించి, సతీష్ ను కర్రలు, ప్లాస్టిక్ పైపు తో తీవ్రంగా కొట్టి గాయపరచి, అనంతరం ప్రమాదం జరిగినట్టు నటిస్తూ ఆసుపత్రికి తరలించారని, చికిత్స పొందుతూ సతీష్ మృతి చెందాడని, నిందితులు ఘటన అనంతరం పరారయ్యారని, సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా ఆధారంగా వారి కదలికలను గుర్తించి, గురువారం వేములవాడ సాయి రక్షా దాబా సమీపంలో పోలీసు సిబ్బంది వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఏఎస్పీ తెలిపారు. ఏఎస్పి వెంట పట్టణ సీఐ వీరప్రసాద్ ఎసచవతీతీచ రామ్మోహన్ గౌడ్ తదితరులున్నారు.

# సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీకి షాక్ మీద షాక్

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సంగారెడ్డి రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంటుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకులు లాడే బాలు పార్టీకి రాజీనామా చేసి సుమారు వంద మంది తన అనుచరులతో కలిసి బీఆరచవతీతీచస్ పార్టీలో చేరారు. ఇటీవలే పొన్న రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడిన విషయం తెలిసిందే. తాజాగా సంగారెడ్డి పట్టణంలోని 9వ వార్డు యువ నాయకుడు లాడే బాలు పార్టీని విడిచి బీఆరచవతీతీచస్ తీర్థం పుచ్చుకోవడంతో కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలిందని చెప్పవచ్చు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో, మాజీ మంత్రి,



సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో లాడే బాలు బీఆరచవతీతీచస్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో ఇంత కష్టపడ్డ తమకు తగిన గుర్తింపు లేదని అందుకే పార్టీని వీడుతున్నట్లు లాడే బాలు ఈ సందర్భంగా తెలిపారు. ఇదిలా ఉండగా అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి వరుసగా నాయకులు బీఆరచవతీతీచస్‌లో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ చేరికతో బీఆరచవతీతీచస్ పార్టీ మరింత బలపడిందని "సంగారెడ్డి గడ్డపై గులాబీ జెండానే ఎగరాలి" అనే నినాదం మరోసారి ప్రతిధ్వనించిందని బీఆరచవతీతీచస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# మంత్రి ఆశీస్సులతో మున్సిపల్ ఎన్నికల బరిలోకి

- మీ కోరబోయిన సరస్వతి
- 12 వార్డు అభివృద్ధి, సంక్షేమం కొనసాగించేందుకే నా రాజకీయ అడుగు...



**భారతీయ వెలుగు , అందోలు (జనవరి 22)**
తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆశీస్సులతో 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలబడుతున్నాను. గతంలో నా కుమారుడు నాని కి అవకాశం ఇచ్చి కౌన్సిలర్ గా భారీ మెజారిటీతో గెలిపించినా నా వార్డు ప్రజల మేలు మర్చిపోలేను. మీ నమ్మకాన్ని నిలబెడుతూ గత ఐదేళ్లు మన వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కష్టసుఖాల్లో తోడుంటూ నిరంతరం మా కుటుంబం ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. ఈ ఎన్నికల్లో సైతం మీ ఆదరాభిమానాలు ఆశీస్సులు మా కుటుంబం పై ఉంచి 12వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుంచి నన్ను గెలిపిస్తే మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మన వార్డుని ఆదర్శ వార్డు గా తీర్చిదిద్దడంతో పాటు మీ కుటుంబ సభ్యురాలిగా మీ కష్టసుఖాలను పాలుపంచుకుంటూ సదా మీ సేవలో నిమగ్నమవుతాను..

# వైద్య సేవల్లో నాణ్యతపై దృష్టి సారించాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
-వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అందించే వైద్య సేవల్లో నాణ్యత పెంచడంపై దృష్టి సారించి, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆస్పత్రి డాక్టర్లను వైద్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, అత్యవసర విభాగం, డీఈఐసీ (డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్)తో పాటు ఇతర విభాగాలను సందర్శించారు. ఆసుపత్రికి రోజూ వచ్చే పేషెంట్ల సంఖ్య, అత్యవసర సేవల నిర్వహణ, ప్రసూతి విభాగంలో జరుగుతున్న డెలివరీల వివరాలపై వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, గర్భిణీ మహిళలకు మెరుగైన ప్రసూతి సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న ఆడియోమెట్రిక్ మెషిన్ ను, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆరచవతీతీచంఓ డా.రవీందర్, సివిల్ సర్జన్ డా.పెంచలయ్య తదితరులు ఉన్నారు.

# విద్యాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం..

-నేడు కళాశాలలో తల్లి తండ్రుల సమావేశం
-జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రజిత



**భారతీయ వెలుగు , అందోలు(జనవరి 22)**
విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని జోగిపేట ప్రభుత్వ జూనియర్ కో-ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రజిత అన్నారు. జనవరి 23న (శుక్రవారం) ఉదయం 11 గంటలకు కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రుల, అధ్యాపకుల సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రాబోవు వార్షిక పరీక్షలలో తల్లిదండ్రుల యొక్క ప్రాముఖ్యత, విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తు కార్యాచరణపై చర్చించడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులంతా ఈ మెగా పేరెంట్స్ మీటింగ్ కు హాజరై తగు సలహాలు, సూచనలను ఇవ్వవలసిందిగా ఆమె కోరారు.

# భీమేశ్వర స్వామి హుండీ ఆదాయం 1.92కోట్లు





**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
శ్రీ భీమేశ్వర స్వామి హుండీల లెక్కింపు గురువారం భీమేశ్వర సదన్ లోని పార్కింగ్ ప్లేస్ లో జరిగింది. 12 రోజులకు గాను 1,92,95,709 రూపాయల నగదు, బంగారం 69 గ్రాములు,వెండి 05 కిలోల 500 గ్రాములు వచ్చినట్లు ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

# దొంగతనం కేసులో నిందితుల అరెస్ట్, రిమాండ్

- 50 గ్రాముల గంజాయి,11 గ్రాముల బంగారం, 160 గ్రాముల వెండి వస్తువుల స్వాధీనం
- వేములవాడ ఏఎస్పి రుత్విక్ సాయి

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**




వేములవాడ రూరల్ మండలం వట్టెంల, ఫాజుల్ నగర్ గ్రామంలో ఈనెల 17న జరిగిన దొంగతనంలో నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ ఏఎస్పి రుత్విక్ సాయి తెలిపారు. గురువారం వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వట్టెంల గ్రామానికి చెందిన ఎగుర్ల హరిణి, ఫాజుల్ నగర్ గ్రామానికి చెందిన ఏడుమ్యాకల లాస్య శ్రీ, చిన్న లచ్చయ్య ఇంటికి తాళం వేసి వున్న ఇళ్లలో ఈనెల 17న దొంగతనం జరుగగా అదే విధంగా వేములవాడ సాయినగర్, ఇస్లాం నగర్ లో తాళం వేసి ఉన్న ఇళ్లల్లో దొంగతనం జరుగగా పోలీస్ లు కేసు నమోదు చేసి ఆధారాలు సేకరించి నిందితులు అయిన ఆడెపు రవికుమార్,చోర్ రవి, ఎనుగందుల పవన్ చందులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని వారి వద్ద నుండి దొంగలించబడిన బంగారం, వెండి వస్తువులతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, ఈ కేసు లో సిరిసిల్ల కి చెందిన వంశీ కృష్ణ పరారీ లో ఉన్నాడని, నిందితులను పట్టుకోవడం లో ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్ లు తిరుపతి, సతీష్ లను ఏఎస్పీ అభినందించారు. ఏఎస్పీ వెంట రూరల్ సీఐ సీఐ శ్రీనివాస్ ఎసచవతీతీచ చల్లా వెంకట్రాజం వున్నారు.

# మేడారం పరిరక్షణే ధ్యేయం

## » 22 భాషల భారీ బ్యానర్ తో వినూత్న అవగాహన ర్యాలీ



**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 22**
హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో మేడారం పరిరక్షణ కోసం 22 భాషల భారీ బ్యానర్‌తో నిర్వహించిన వినూత్న అవగాహన నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, సామాజిక వేత్తలు ఇ.వి. శ్రీనివాస్ రావు, డాక్టర్ సి.హెచ్. భద్ర తదితరులు పాల్గొన్నారు. మేడారం మహాజాతర పవిత్రతను, అక్కడి అటవీ సంపదను పరిరక్షించడమే లక్ష్యంగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ అవగాహన ర్యాలీతో పాటు ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణ కోసం భారత రాజ్యాంగం గుర్తించిన 22 భాషల్లో రూపొందించిన భారీ క్లాత్ బ్యానర్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ రహిత మేడారం కోసం ఇచ్చిన సందేశం ప్రజలను ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి పాల్గొని, పర్యావరణ పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ తరహా వినూత్న కార్యక్రమాలను అభినందించారు. మేడారం వంటి పవిత్ర ప్రాంతాల్లో ప్రజల సహకారంతోనే ప్లాస్టిక్ నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత మేడారం జాతరకు పిలుపు ఈ నెల 28 నుండి 31 వరకు ములుగు జిల్లా తాడువాయి మండలంలో జరగనున్న ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క--సారలమ్మ జాతరను పూర్తిగా 'ప్లాస్టిక్ రహిత' జాతరగా మార్చాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని సామాజికవేత్త, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు మరియు ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యదర్శి సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అడవిని, అటవీ జీవ వైవిధ్యాన్ని కాపాడాలని, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు అడవిలో వదిలివేయకూడదని కోరారు. అంతర్జాతీయ గుర్తింపు దిశగా ప్రయత్నం ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సి.హెచ్. భద్ర మాట్లాడుతూ.. గత 14 సంవత్సరాలుగా మా సంస్థ మేడారంలో ప్లాస్టిక్ నియంత్రణ కోసం నిరంతరం పనిచేస్తోంది. ఈసారి జాతరకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో, పర్యావరణానికి హాని చేయని వస్త్రంతో 22 భాషల్లో నినాదాలు రాసిన భారీ బ్యానర్‌ను రూపొందించాం. ఇది చరిత్రలో నిలిచిపోతుంది" అని అన్నారు. కోట్లాది ప్లాస్టిక్ వ్యర్థాలతో మేడారానికి ముప్పు
ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. ఈసారి జాతరకు సుమారు 2.5 నుంచి 3 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఒక్కొక్కరు సగటున 10--20 ప్లాస్టిక్ కవర్లు లేదా బాటిళ్లు వాడితే, 10 నుంచి 15 కోట్ల ప్లాస్టిక్ వ్యర్థాలు అడవిలో చేరే ప్రమాదం ఉంది. ఇది మేడారం అడవిని కాలుష్య కాసారంగా మారుస్తుంది. భక్తులు బాధ్యతగా ప్లాస్టిక్‌ను త్యజించి అడవి తల్లిని కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల నినాదాలతో మారుమోగిన ప్రాంతం ఈ ర్యాలీలో కాకతీయ పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని
"సేవ్ మేడారం, క్లీన్ మేడారం, గ్రీన్ మేడారం'అంటూ నినాదాలు చేయగా, ఆ ప్రాంతమంతా పర్యావరణ సందేశంతో మారుమోగింది. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమం లో కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పిట్టల వెంకన్న, ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ పటేల్,జాతీయ యువజన కార్యదర్శి సుమెర్, కాంగ్రెస్ నాయకులు ఏనుగుల రాంప్రసాద్,దయాప్రసాద్,సామాజిక కార్యకర్త చంద్రప్రకాష్, జనగామ జిల్లా అధ్యక్షుడు నీలం యువరాజ్, రోషన్ గైక్వాడ్, బాగడి రమేష్, అనికేత్, సంస్థ అంబాసిడర్ అద్విత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

## » బాధిత కుటుంబానికి రూ.2,50,000/-ల ఎల్ ఓ సి కాపీని అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 22**
పేదల పాలిట వరంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధిలోని హసన్పర్తి గ్రామానికి చెందిన పిథిమి నాగమణి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆరచవతీతీచఫ్) నుంచి మంజూరైన రూ.2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు) విలువైన ూాజ కాపీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ ఎలచవతీతీచసి ద్వారా హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, లక్షల రూపాయలు ఖర్చయ్యే ప్రైవేట్ ఆసుపత్రుల చికిత్సలకు వెళ్లి అప్పుల పాలు కాకుండా, ప్రభుత్వ నిమ్స్ వంటి ఆసుపత్రుల్లో తాను అందించే ఎల్ ఓ సిల ద్వారా ఉచితంగా మెరుగైన వైద్యం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా బాధితురాలు పిథిమి నాగమణి కుటుంబ సభ్యులు, ఆపద్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, 66 డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి మాజీ సర్పంచి పుల్ల రవీందర్ గారిగా రాజు, జన్ను అశోక్, జన్ను రమేష్, రమంచ ఐలయ్య, మార్కెట్ డైరెక్టర్ జాడి రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# టియూడబ్ల్యూజే (ఐజేయూ) డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ సత్య శారద



**భారతీయ వెలుగువరంగల్, జనవరి 22**
టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వరంగల్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో నేడు డైరీ ఆవిష్కరణ కార్యక్రమం వరంగల్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంబించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి సమాజానికి మధ్యలో వారదిగా ఉన్న జర్నలిజం పాత్ర గొప్పది.ఇందులో మెరుగైన జర్నలిజం కోసం యూనియన్ల భాద్యత మరి గొప్పదని వ్యా ఖ్యానించారు. గురువారం తన చేతుల మీదుగా డైరీఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు.ఇంతటి సుదీర్ఘ చరిత్ర కల్గిన ఇండియన్ జర్నలిస్టు యూనియన్ సేవలు సమాజానికి మరింతగా దోహాదపడాలన్నారు.మెరుగైన సమాజం కోసం ప్రతిఒక్కరు భాద్యతగా ఉండలని అందులో తానుకూడా ముందు వరుసలో ఉంటానని జిల్లా కలెక్టర్ సత్యశారద తెలిపారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ రాం రాంచందర్,ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్, ఉపాధ్యక్షులు మహాదేవుని జగదీష్,సహాయ కార్యదర్శులు బొమ్మగాని సతీష్ కుమార్,చింత నూరి రాజు,బాదవత్ బాలాజీ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అద్యక్షులు కందుల శ్రీధర్, జిల్లా నాయకులు పిన్న శివకుమార్,మహేష్ కుమార్ లు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మూకాంబిక జ్యోతిష్య సంస్థ ప్రారంభం






## » ఇ.నెం. 2-5-316, కాకతీయ మహిళా కాలేజి దగ్గర, నక్కలగుట్ట, హనుమకొండ

**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 22**
ప్రముఖ జ్యోతిష్కుడు, కేరళ తంత్రి డాక్టర్ కె. విష్ణు నంబూద్రి, పి.హెచ్.డి. జ్యోతిషశాస్త్ర అంచనాల రంగంలో 32 సంవత్సరాల అనుభవంతో గవ్వల పంచాంగంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించి, వివిధ అవార్డులను పొందినారు. ఓరుగల్లు ప్రజలకు కూడా పంచాంగం సేవలు అందించాలనే సేవా భావంతో శ్రీమూకాంబిక జ్యోతిష్య ఆలయం హనుమకొండ పట్టణ కేంద్రంలోకి అందుబాటులోకి తీసుకువచ్చారు. జనవరి 19 సోమవారం ఇ.నెం. 2-5-316, కాకతీయ మహిళా కాలేజి దగ్గర, నక్కలగుట్ట, హనుమకొండ లో ఏర్పాటు చేసిన ఘనంగా శ్రీ మూకాంబిక జ్యోతిష్య సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 51 డివిజన్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు. తొలుత ప్రముఖ జ్యోతిష్కుడు, కేరళ తంత్రి డాక్టర్ కె. విష్ణు నంబూద్రి తో కలిసి నాయిని లక్ష్మా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి జ్యోతిష్య కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతకు ముందు ప్రముఖ జ్యోతిష్కుడు, కేరళ తంత్రి డాక్టర్ కె. విష్ణు నంబూద్రి హోమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళ తంత్రి డాక్టర్ కె. విష్ణు నంబూద్రి మాట్లాడుతూ..
పంచాంగ ఆధారిత జ్యోతిష్య సేవల ద్వారా భక్తులకు సంపూర్ణ మార్గదర్శనం అందిస్తున్నామని తెలిపారు. జాతక పరిశీలన ద్వారా వ్యక్తుల జీవితంలో ఎదురయ్యే సమస్యలకు కారణమైన గ్రహస్థితులు, దశలు, అంతర్దశలను సూక్ష్మంగా విశ్లేషించి తగిన పరిష్కార మార్గాలను సూచిస్తున్నామని అన్నారు. ప్రత్యేకంగా కేరళ గవ్వల ప్రశ్న విధానం ద్వారా భవిష్యత్ పరిణామాలు, కుటుంబ, ఆర్థిక, వివాహ, ఉద్యోగ, ఆరోగ్య సమస్యలకు సంబంధించిన సందేహాలకు స్పష్టమైన సమాధానాలు లభిస్తాయని తెలిపారు. ఈ విధానం ద్వారా గ్రహ దోషాల ప్రభావాన్ని గుర్తించి, వాటి నివారణకు శాస్త్రోక్తంగా శాంతి పూజలు, హోమములు, ప్రత్యేక పరిహార కర్మలు నిర్వహించబడుతున్నాయని వెల్లడించారు. గ్రహ దోషాల కారణంగా జీవితంలో ఏర్పడే ఆటంకాలు తొలగి శాంతి, సుఖసంతోషాలు కలగాలనే ఉద్దేశంతో ఈ పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు శాస్త్రీయ జ్యోతిష్య పరిష్కారాలు పొందాలని, అలాగే గ్రహ దోశ నివారణకు, శాంతి, హోమములు చేయబడునని, ఓరుగల్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. అనంతరం ముఖ్యఅతిథి లక్ష్మా రెడ్డిని, అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, అతిధులు, భక్తులు పాల్గొన్నారు.

# 24న జాగో భాగ్యనగర్.. ఛలో బాలాపూర్




**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 22**




బంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లిం చొరబాటు దారులను అరెస్ట్ చేసి తిప్పి పంపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24వ తేదీన నిర్వహిస్తున్న ధర్మ రక్షణ సభ 'జాగో భాగ్యనగర్.. ఛలో బాలాపూర్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధి గోపిశెట్టి ప్రమోద్ పిలుపునిచ్చారు. గురువారం ఉత్సవ సమితి ప్రతినిధులు కె. నర్సింగ్ గౌడ్, వి.సత్యనారాయణ, మల్లికార్జున్, గణేష్లతో కలిసి ఆయన మాట్లాడుతూ.. మన మౌనమే శత్రువుకు బలమని, కులాల పేరుతో విడిపోకుండా 'హిందువు'గా ఒక్కటై ఐక్యతను చాటాలని అన్నారు. అక్రమ చొరబాటుదారులకు సహకరిస్తున్న మతోన్మాద శక్తులను గుర్తించి సామాజికంగా బహిష్కరించాలని అన్నారు. 1980 నాటి సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ స్ఫూర్తిని మళ్ళీ రగిలించి మన పోరాటాన్ని చాటాల్సిన సమయం వచ్చిందని అన్నారు. 24వ తేదీన నారాయణగూడ నుంచి బాలాపూర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు నారాయణగూడ పోలీస్ స్టేషన్లో, హిమాయత్నగర్ తహసీల్దార్కు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు.

# సికింద్రాబాద్ రైల్వే ప్రయాణికులకు అలర్ట్.. వాహనాల పార్కింగ్ ఫీజు పెంపు! కొత్త ధరలు ఇవే

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచడం, స్టేషన్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం కోసం గత కొన్ని నెలలుగా అక్కడ నిర్మణ పనులు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. దాదాపు రూ.714.73 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి పనులు చేస్తున్నారు. రైల్వే ప్రయాణికులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించడంతో పాటు, స్టేషన్ ప్రాంగణంలో భద్రత, క్రమశిక్షణను పాటిస్తూ పనులు యుద్ధప్రాతిపదికన దశలవారీగా కొనసాగుతున్నాయి. ఇటీవల పండుగ రద్దీ ఉన్నప్పటికీ రైలు సేవలకు గానీ, ప్రయాణికులకు గానీ ఎలాంటి అంతరాయం కలగకుండా పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పునరాభివృద్ధి కార్యకలాపాలలో భాగంగా, స్టేషన్ ప్రాంగణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, వాహనాల రాకపోకలను సజావుగా సాగించడానికి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్లాట్ ఫారమ్ నంబర్ 1 వద్ద పార్కింగ్ సౌకర్యాన్ని తాత్కాలికంగా నిలిపివేసి, తక్కువ సమయంలో వాహన రాకపోకలను ( పికప్, డ్రాప్) మాత్రమే అనుమతిస్తున్నారు.మొత్తం పార్కింగ్ ను ప్లాట్ ఫారమ్ నంబర్ 10 వైపు మళ్లించారు. అనధికార పార్కింగ్, వాహనాల అడ్డంకులను నివారించడానికి యాక్సెస్ కంట్రోల్ సిస్టమ్ అమలు చేస్తున్నారు. ఈ జోన్ లోకి ప్రవేశించే ప్రయాణీకులకు 15 నిమిషాల వరకు ఉచిత పికప్, డ్రాప్ సౌకర్యం అధికారులు కల్పించారు. ఆ తర్వాత అధీకృత పార్కింగ్ స్థలంలో పార్క్ చేయని వాహనాలపై అదనపు రుసుములు విధిస్తున్నారు. పునరాభివృద్ధి దశలో నిరంతరాయ ట్రాఫిక్ ప్రవాహాన్ని కొనసాగించడానికి, ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగుపరచడానికి ఈ చర్యలు చేపట్టారు.

# తెలంగాణ విద్యా వ్యవస్థకు ప్రైవేట్ స్కూల్స్ వెన్నెముక

## » బిస్మార్ట్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నేతల స్పష్టీకరణ




**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో జనవరి 22**
బిస్మార్ట్ (బి ఏ ఎం ఎ టి) రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ విద్యా వ్యవస్థలో ప్రైవేట్ పాఠశాలల కీలక పాత్ర, విద్యా ప్రమాణాల మెరుగుదల, ఉపాధ్యాయ-విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై విస్తృతంగా చర్చ జరిగింది.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ స్కూల్స్ కూడా తెలంగాణ విద్యా వ్యవస్థకు ప్రధాన స్థంభాలుగా నిలుస్తున్నాయి. బిస్మార్ట్ వంటి సంఘాలు విద్యలో నాణ్యతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి" అని అన్నారు. అధ్యక్షులు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ విద్యా వ్యవస్థలో ప్రైవేట్ స్కూల్స్ అనివార్య భాగం. విద్యా నాణ్యత, విద్యార్థుల భద్రత, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం బిస్మార్ట్ నిరంతరం ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ పనిచేస్తుంది" అని స్పష్టం చేశారు. బిస్మార్ట్ ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల సమస్యలను ఏకతాటిపైకి తెచ్చి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో బిస్మార్ట్ ముందుండి పనిచేస్తోంది. విద్యార్థి కేంద్రిత విద్యే మా లక్ష్యం" అని స్పష్టం చేశారు. ట్రెజరర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యా రంగంలో ఆర్థిక పారదర్శకత, పాఠశాలల స్థిరత్వం కోసం బిస్మార్ట్ క్రమబద్ధమైన విధానాలతో ముందుకెళ్తోంది" అని తెలిపారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ..
"గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకూ నాణ్యమైన విద్య అందించడంలో ప్రైవేట్ స్కూల్స్ పాత్ర అపారం. బిస్మార్ట్ ఆ హక్కుల రక్షణకు కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. బిస్మార్ట్ అడ్వైజర్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలకు ఒక బలమైన వేదికగా కొనసాగుతూ, తెలంగాణ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు.
రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి మాట్లాడుతూ..
"ఉపాధ్యాయుల శిక్షణ, ఆధునిక బోధనా పద్ధతుల అమలుతోనే విద్యా ప్రమాణాలు పెరుగుతాయి. ఈ దిశగా బిస్మార్ట్ నిరంతరం కృషి చేస్తోంది" అన్నారు.రంగారెడ్డి జిల్లా ట్రెజరర్ మునిందర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా ప్రైవేట్ పాఠశాలలు పనిచేస్తున్నాయి. వాటికి మార్గదర్శకంగా బిస్మార్ట్ నిలుస్తోంది" అని అన్నారు.
ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన బిస్మార్ట్ ప్రతినిధులు, పలు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ తమ ప్రాంతాల్లోని విద్యా సమస్యలు, పరిష్కార మార్గాలపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు.
9

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

» ఆర్థిక సాయం అందజేత





**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 22**

వర్ధన్నపేట టౌన్ పరిధిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరామర్శించారు. అనంతరం 9వ వార్డు కు చెందిన గొల్లపెల్లి మోహన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు. అలాగే 3వ వార్డు కు చెందిన అయిత కొమురమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యే వెంట తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు గారు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అన్నిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు తూల్ల రవి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు మైస సురేష్ గారు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య






**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 22**

వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి శాస్త్రవేత్తలతో సమావేశమై, వ్యవసాయ పరిశోధనల ప్రగతి, రైతులకు అందిస్తున్న సాంకేతిక సహాయం, కొత్త పంటల అభివృద్ధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా పత్తి, వరి వంటి అవసరమైన పంటల సాగు వివరాలు, పంటలు లాభసాటిగా ఉండేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై శాస్త్రవేత్తల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలోని రైతుల అవసరాలకు అనుగుణంగా పరిశోధనలను మరింత ప్రయోజనకరంగా రూపొందించాలని, శాస్త్రవేత్తలు--రైతుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని సూచించారు. వ్యవసాయ రంగం బలోపేతం కావాలంటే పరిశోధన ఫలితాలు నేరుగా రైతుల వరకు చేరాల్సిన అవసరం ఉందని ఎంపీ పేర్కొన్నారు. అలాగే వరంగల్‌లోని టెక్స్టైల్ రంగానికి అనుసంధానంగా ఇక్కడ పండించిన పత్తిని వినియోగించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉద్యానవన పంటలైన మిర్చి, మామిడి, పసుపు, పత్తి తదితర పంటలపై పరిశోధనలు వరంగల్ ప్రాంతంలో జరిగేలా ప్రతిపాదనలు అందిస్తే, వాటిని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అమలు అయ్యేలా కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పండిస్తున్న పత్తి, వరి అవశేషాలను తగలబెట్టకుండా నేలలోనే కలియదున్ని సేంద్రియ ఎరువుగా మార్చే విధంగా ష్రెడ్డర్ తో పాటు మల్చర్ లను రైతులకు అందుబాటులో తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని ఎంపీ తెలియజేసారు. అనంతరం అక్కడ కొనసాగుతున్న వివిధ పంటల పరిశోధనలను డాక్టర్ కడియం కావ్య స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఉమా రెడ్డి, అగ్రికల్చర్ కాలేజీ ప్రిన్సిపల్ రవీందర్ నాయక్, శాస్త్రవేత్తలు, మాజీ కార్పొరేటర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకల నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయం

తిరుమల శ్రీవారి సన్నిధిలో ఈనెల 25న రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బి.ఆర్.నాయుడు తెలిపారు. రథసప్తమి రోజున ఏడు వాహనసేవలపై మలయప్ప స్వామి భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనంతో ప్రారంభమై.. రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహన సేవతో వాహనసేవలు ముగుస్తాయన్నారు. రథసప్తమి వేడుకలకు దాదాపు రెండు లక్షల 50వేల మంది వస్తారని అంచనా వేశారు. ఈ రద్దీ దృష్ట్యా తిరుపతిలో 24 నుంచి 26 వరకు సర్వదర్శనం టోకెన్ల జారీ రద్దు చేసినట్లు టీటీడీ ఛైర్మన్? బీఆర్? నాయుడు తెలిపారు. మాడవీధుల్లో 3,700 మంది శ్రీవారి సేవకుల సాయంతో 14 రకాల వంటకాలతో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ర?థ స?ప్తమి రోజున శ్రీ?వారి ఆల?య నాలుగు మాడ వీధులు, క్యూలైన్లు, బ?య?ట ప్రాంతాల్లో నిరంత?రాయంగా భ?క్తుల?కు అన్న ప్రసాదాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాల?ని అధికారులను ఆదేశించారు ఛైర్మన్? బీఆర్? నాయుడు. భ?ద్రత?కు పెద్ద పీట వేయాల?ని, టీటీడీ భ?ద్రత విభాగం, జిల్లా పోలీసు యంత్రాంగం స?మ?న్వయంతో ప?టిష్టమైన భ?ద్రతా ఏర్పాట్లు చేయాల?ని సూచించారు. 1,260 మంది పోలీసులు, 1200 మంది విజిలెన్స్ సిబ్బందితో భక్తులకు భద్రతా ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్సుల ద్వారా 2,300 ట్రిపులు నడిచేలా ప్రణాళికలు రూపొందించారు. వాహనసేవల ముందు 56 కళా బృందాలతో ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# చీఫ్ ప్లానింగ్ అధికారులతో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య సమీక్ష సమావేశం

» పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనింఅభివృద్ధి పనులకు 8 కోట్ల 30 లక్షలు నిధులు మంజూరు ఇచ్చాం

» అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ ఇచ్చిన మూడు నెలల లోపు పనులు ప్రారంభించాలి

» లేదంటే పనులు రద్దు చేయండి

» ఎంపీ నిధుల నుండి ఇచ్చిన ప్రతి అభివృద్ధి పురోగతి పనులు పబ్లిక్ డొమైన్ లో ఉండాలి

» టెక్నికల్ సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకురావాలి

» ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయలి

» అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలి

» ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి

» వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య





**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 22**

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గురువారం హనుమకొండ కలెక్టరేట్‌లోని ఎంపీ ఛాంబర్‌లో చీఫ్ ప్లానింగ్ (సిపిఓ) అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల కోసం ఎంపీ నిధుల నుండి మొత్తం రూ. 8 కోట్ల 30 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇచ్చిన తేదీ నుంచి మూడు నెలల లోపు పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో పనులు రద్దు చేయాలని అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ఎంపీ నిధుల ద్వారా చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి సంబంధించిన పురోగతి వివరాలు తప్పనిసరిగా పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని, ప్రజలకు పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. పనుల అమలులో ఎలాంటి టెక్నికల్ సమస్యలు తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు.

నియోజకవర్గంలోని మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, ఆరోగ్యం, విద్య వంటి రంగాలతో పాటు ప్రజలకు ప్రత్యక్షంగా మేలు చేసే కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత కాలపరిమితిలోనే పనులు పూర్తయ్యేలా కఠినంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో అధికారులు ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు, పెండింగ్ ప్రాజెక్టుల స్థితి, భవిష్యత్తులో అమలు చేయనున్న ప్రణాళికలను ఎంపీకి వివరించారు. ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధికారులకు

సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని చీఫ్ ప్లానింగ్ అధికారులు సత్యనారాయణ రెడ్డి, చంద్రకళ, కొట్యా నాయక్, బాబురావు, పంచాయతీరాజ్ అధికారులు ఆత్మా రామ్, రమేష్ బాబు, కిషన్, సతీష్ బాబు, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారి కిషన్, డిడబ్ల్యూఓ రాజమణి, మిషన్ భగీరథ అధికారి శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో సమావేశం
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 22**

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో చర్చించిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో త్రైమాసిక కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వివిధ సమస్యలను కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కమిటీ సభ్యులు సమావేశంలో ప్రస్తావించిన వివిధ అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ప్రతి మూడు నెలలకు ఓసారి కమిటీ సమావేశం నిర్వహిస్తామన్నారు. నగరంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు ఏదైనా పార్కు స్థలాన్ని గుర్తించాలని అధికారులకు, కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ డిడి నిర్మల, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, ఇ.వి.శ్రీనివాస్ రావు, పల్లెపాడు దామోదర్, సింగారపు రవి, నునావత్ జవహర్ లాల్, రడపాక పరంజ్యోతి, వద్దిరాజు రామచంద్ర, కాజీపేట హనుమకొండ పరకాల, మామునూరు ఏసీపీలు, వివిధ శాఖల అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ నుండి మేడారానికి హెలికాప్టర్ ప్రయాణం

- హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో హెలికాప్టర్ సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 22**

మేడారం దర్శనానికి వెళ్లే భక్తుల కోసం పర్యాటకశాఖ ఆధ్వర్యంలో హెలికాప్టర్ ప్రయాణ సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో మేడారం భక్తుల కోసం ఏర్పాటుచేసిన హెలికాప్టర్ సేవలను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టూరిజం డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా హనుమకొండలో మేడారం జాతరకు సంబంధించి హెలికాప్టర్ రైడ్ ప్రారంభించినట్లు తెలిపారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం నుండి ఒక హెలికాప్టర్, మేడారంలో మరొక హెలికాప్టర్ ఉంటుందని అన్నారు. మేడారం వెళ్లే భక్తుల కోసం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి మేడారానికి, తిరిగి హనుమకొండ చేరేవరకు ఒక్కరికి రూ. 31వేలు చార్జ్ చేస్తారని అన్నారు. ఐదు నుండి ఏడు నిమిషాల వరకు జాయ్ రైడ్ కోసం టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ నుండి ఈ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. హెలికాప్టర్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా హెలికాప్టర్లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, సూర్య కిరణ్, సుబేదారి పోలీస్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్, ఇతర అధికారులు జాయ్ రైడ్ చేశారు.

మేడారం మహా జాతరకు హెలికాప్టర్ సర్వీస్..

ములుగు జిల్లా యంత్రాంగం, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు 2026 మేడారం మహా జాతర సందర్భంగా భక్తులకు హెలికాప్టర్ సర్వీస్ అందుబాటులోకి వచ్చింది. మేడారం జాతర సందర్భంగా ఈ నెల 31 వరకు హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుంచి మేడారం వరకు, ఎక్స్ప్రా దర్శనం తర్వాత మేడారం నుంచి హనుమకొండ వరకు ప్రయాణ సౌకర్యం.

టికెట్ ధరలు: ఒకరికి 35,999 (రౌండ్ ట్రిప్). జాయ్‌రైడ్: మేడారం జాతరను ఆకాశం నుంచి 6-7 నిమిషాలు వీక్షించడానికి ఒకరికి 4,800. స్పెషల్ ఆఫర్: జనవరి 23 వరకు బుకింగ్ చేస్తే 30,999; 24 తేదీ నుంచి 35,999. కొత్తగా రూపొందించిన మేడారం టెంపుల్ సౌకర్యార్థం ఒక హెలికాప్టర్ రౌండ్ ట్రిప్‌కు, రెండవది జాయ్‌రైడ్‌కు ఏర్పాటు. గత 10 సంవత్సరాలుగా సేవలందిస్తున్న థంబి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ సర్వీస్ నిర్వహిస్తుంది. బుకింగ్ వివరాలు: ఫోన్: 9676320139, 8530004309, 7660939509 వెబ్‌సైట్: www.helitaxii.com సంప్రదించాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ తెలిపారు.

# సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

» త్రాగు నీరు, పారిశుధ్యం, విద్యుత్ సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

» జాతరలో చేపట్టిన అన్ని పనులు 24వరకు పూర్తి చేయాలి

» 25న ప్రారంభోత్సవం జాతర పనుల ప్రారంభోత్సవం కావాలి

» సమ్మక్క- సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ





**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 22**

జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, జాతర కమిటీ చైర్మన్లు, స్థానిక సర్పంచులు సమన్వయంతో పని చేసి సమ్మక్క సారలమ్మ జాతరలను విజయవంతంగా పూర్తి చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. గురువారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో జరిగే మినీ సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంతాలు చిల్పూర్ మండలంలోని కొండాపూర్- శ్రీపతిపల్లి, లింగంపల్లి, గార్లగడ్డ తండా-ఫతేపూర్, చిల్పూర్, స్టేషన్ ఘనపూర్ మండలంలోని జిట్టేగూడెం-తాటికొండ, ఇప్పగూడెంలలో జరిగే ఏర్పాట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంబంధిత శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...... జాతర ప్రాంతాలలో ఫార్మేషన్ రోడ్లు, గద్దెల కలరింగ్, టాయిలెట్స్, త్రాగు నీరు, విద్యుత్ శాఖ సంబంధిత పనులన్నింటిని 24వ తేదీ నాటికి పూర్తి చేయాలని 25వ తేదీన పనులను ప్రారంబొత్సవం చేసుకోవాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని 7 మినీ సమ్మక్క సారలమ్మ జాతరలలో వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం 54 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే 9 లక్షల ఎంపీ నిధులతో 6 జాతరలలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఫార్మేషన్ రోడ్లు, విద్యుత్ వంటి పనులకు మరో 26లక్షలు మంజూరు చేసినట్లు మొత్తం 89 లక్షల 50 వెలతో జాతరలలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జాతర స్పెషల్ ఆఫీసర్లు జాతర జరిగే నాలుగు రోజులు అందుబాటులో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. జాతరలలో పారిశుధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలని, జాతర జరిగే ప్రాంతంలోని చుట్టు పక్కల గ్రామాల నుండి పారిశుధ్య సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. అలాగే పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు. అందరూ సమన్వయంతో పని చేసి జాతరలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆర్డీవో వెంకన్న, పంచాయతీ రాజ్, విద్యుత్, రూరల్ వాటర్ సప్లై, ఎండోమెంట్, రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులు, జాతర కమిటీల చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన కలిగి ఉండడమే నిజమైన అప్రమత్తత

● బి మండల విద్యాశాఖ అధికారి పుల్లారావు

**బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, భారతీయ వెలుగు న్యూస్ ప్రతినిధి, జనవరి 22 ::**

మానవ అక్రమ రవాణా పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండడమే అసలైన అప్రమత్తత అని పిల్లలు మహిళలు ఎవరూ కూడా అక్రమ రవాణాకు గురి కాకుండా సురక్షతంగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లారావు అన్నారు. స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ మరియు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో మండలంలోని స్థానిక ఆలపాడు ఉన్నత పాఠశాల నందు సురక్షత గ్రామ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలో మూడవ అతిపెద్ద వ్యవస్థీకృతమైన నేరం అని అది ఏ రూపంలోనైనా మహిళలను పిల్లలను అక్రమ రవాణాకు గురి చేస్తుందని హెచ్చరించారు. పేదరికం విద్య లేకపోవడం అవగాహన కలిగి ఉండకపోవడం బాల కార్మికత వైకల్యం ఉన్న వ్యక్తులు అసురక్షిత వలసలు లేదా ఆధునిక బానిసత్వం ఈ విధంగా వివిధ రూపాలలో అక్రమ రవాణా దారులు తమ ప్రయోజనాల కోసం వినియోగించుకుంటారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అక్రమ రవాణా బాధితుల్లో మహిళలు మరియు బాలికలు 71 శాతం మంది ఉన్నారని వీరిలో 99 శాతం మంది లైంగిక దోపిడి కోసం అక్రమ రవాణా చేయబడ్డారని విచారం వ్యక్తం చేశారు.

మనదేశంలో ఏటా మహిళలు లైంగిక అక్రమ రవాణాకు గురవుతున్నారని వారిలో 40% మంది యుక్త వయస్కులు మరియు పిల్లలు అని వారిలో



కొందరు 9 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు అన్న విషయాన్ని గుర్తు చేశారు. కావున మానవ అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే చైల్డ్ లైన్ 1098 లేదా పోలీస్ డైల్ 100 లేదా జాతీయ లైంగిక అక్రమ రవాణా 18004198588 అను నెంబర్కు ఫోన్ చేసి తెలిపి సహాయం పొందాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా చక్కగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మండలానికి మంచి పేరు తేవాలని సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మరో అతిథి పోలీస్ భరోసా కేంద్రం ఎస్ ఐ షాహినా మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా నిరంతరం బాలికలకు మహిళలకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు లైంగిక నేరాల పట్ల బాల్యవివాహాలు బాల కార్మిక వ్యవస్థ మంచి స్పర్శ చెడు స్పర్శ గృహహింస తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పిల్లలు మహిళలు సురక్షతంగా ఉండడానికి అత్యవసర సమయాలలో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నంబర్ ల గురించి పని ప్రదేశాలలో పాఠశాలలో ఇతర ప్రదేశాలలో ఎటువంటి వేధింపులకు గురికాకుండా షీ టీం ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నామని వారి రక్షణ కొరకు డయల్ 100 మరియు 112 నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. అలాగే బాల బాలికలు అంతర్జాలంలో లైంగిక వేధింపులకు గురికాకుండా అలాగే ఎటువంటి అపరిచిత వ్యక్తులను ఆన్లైన్లో నమ్మకుండా ఉండాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిజిటల్ అరెస్టు లాంటివి ఏమీ ఉండవని ఏదైనా సహాయం అవసరమైతే 1930 కి ఫోన్ చేసి తెలపాలన్నారు.

స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కె సుజాత మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా పోలీస్ శాఖ వారి సహాయ సహకారాలతో సురక్షిత గ్రామ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ మానవ అక్రమ రవాణా పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మూడు బాల్య వివాహాలు జరిగితే అందులో ఒక బాలిక భారతదేశనికి చెందినదిగా ఉన్నారని భారత దేశవ్యాప్తంగా 223 మిలియన్ల బాల్య వధువులు ఉన్నారని వారిలో 102 మిలియన్ల మంది 15 ఏళ్ల నిండకముందే వివాహం చేసుకుంటున్నారని తద్వారా బాలికలు అనేక రకాలైనటువంటి మానసిక శారీరక ఆర్థిక సామాజిక ఒత్తిడిలకు గురవుతున్నారని గృహహింస లైంగిక హింస పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ రవాణా చేసిన వారిలో కేవలం ఒక శాతం మంది మాత్రమే రక్షించబడుతున్నారని 99 శాతం మంది అసలు ఏమైపోతున్నారు తెలియకుండా ఉండే పరిస్థితుల్లో ఉన్నామని అన్నారు. సురక్షత గ్రామ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి మానవ అక్రమ రవాణా పై అవగాహన కొరకు కామిక్ పుస్తకాలను అందిస్తూ వారి కుటుంబాలలో కూడా ఈ విషయం పట్ల చర్చ జరిగే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత, భరోసా కేంద్రం ఎస్ఐ షాహినా, కోఆర్డినేటర్ రాజకుమారి, టీం సభ్యులు సునీత, షీ టీం కానిస్టేబుల్స్ రుక్మిణి , కిరణ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, బోనకల్ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్ కానిస్టేబుల్స్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# "నా భారత్ - నా ఓటు"

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 22 2026:**

ఈ నెల 25వ తేదీన 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో "నా భారత్ – నా ఓటు" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం



జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయంగా చూపించడం జరుగుతుందని, బ్యాంకులు, పోస్టాఫీసులు, రైల్వే, పంచాయతీరాజ్ ఇతర శాఖల సమన్వయంతో, కార్పొరేట్ సంస్థలు, సొసైటీల ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసం, వెబినార్, సెమినార్ల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ప్రాంతీయ భాషలో ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ లైన్ యాప్, ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దినపత్రికలు, ఛానళ్ళు, హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఓటరు ప్రతిజ్ఞ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఓటరు ప్రతిజ్ఞ చేయాలని, సంబంధిత ఫోటోలు, వీడియోలను ఆయా శాఖల సోషల్ మీడియా ఖాతాలలో అప్ లోడ్ చేయాలని, ఈ నెల 25వ తేదీన ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఓటరు దినోత్సవ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అధికారులు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# గ్రామ అభివృద్ధి, ప్రజారోగ్యంపై సర్పంచ్ కమలాకర్ వినతి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ జనవరి 22**

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలోని గుండంరాజుపల్లి గ్రామ అభివృద్ధి, ప్రజారోగ్య సమస్యల పరిష్కారానికి డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, గుండంరాజుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గునిగంటి కమలాకర్ సంబంధిత అధికారులకు లేఖలు అందజేశారు. గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేయనున్న క్లస్టర్ ఎంపికలో గుండంరాజుపల్లిని చేర్చాలని మండల వ్యవసాయ అధికారికి సర్పంచ్ గునిగంటి కమలాకర్ విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు తక్కువ ఖర్చుతో సాగు చేయడంతో పాటు భూమి



సార పెరిగే అవకాశం ఉందని లేఖలో పేర్కొన్నారు. గ్రామ రైతులు ఇప్పటికే ఈ విధానంపై ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. అదే విధంగా, నూతనంగా మండలం ఏర్పాటు కావడంతో ప్రజారోగ్య సేవలలో మార్పులు అవసరమయ్యాయని పేర్కొంటూ పీహెచ్సీ వైద్యాధికారికి మరో లేఖ రాశారు. ప్రస్తుతం పీహెచ్సీ సెంటర్ దూరంగా ఉండటంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున మా గ్రామమైన గుండం రాజు పల్లికి సబ్ హెల్త్ సెంటర్ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామ జనాభా సుమారు 2200 మంది ఉండటంతో పాటు గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఉన్నారని లేఖలో వివరించారు. ఈ పరిస్థితుల్లో గుండంరాజుపల్లి గ్రామంలోనే హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అలాగే జనాభా ప్రాతిపదికన కొత్త ఆశా వర్కర్ను నియమించాలని సర్పంచ్ కమలాకర్ అభ్యర్థించారు. గ్రామాభివృద్ధి, రైతు సంక్షేమం, ప్రజారోగ్య సేవల మెరుగుదల అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించి చర్యలు చేపడతామని చెప్పారు.

# ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

● ఆవిష్కరించిన సిఐ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్

**ఎల్కతుర్తి జనవరి 22 భారతీయ వెలుగు**

ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల పక్షన నిలబడి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడంలో ఎల్కతుర్తి మండలంలోని పాత్రికేయుల పాత్ర ముందు వరసలో ఉందని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్, వంగర ఎస్సై దివ్య అన్నారు. గురువారం స్థానిక సీఐ ఆఫీసులో మరియు పోలీస్ స్టేషన్లో ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను



ఆవిష్కరించిన అనంతరం సిఐ పులి రమేష్, ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్ వంగర ఎస్సై గోలిపెల్లి దివ్య మాట్లాడుతూ, పత్రికలు సమాజానికి ముఖ్య భూమిక పోషిస్తున్నాయని ప్రజలకు ప్రభుత్వాలకు ఒక వారధిలా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాతూరి చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు శ్రీరామోజు సతీష్ చారి,



గౌరవ అధ్యక్షుడు కందుకూరి రాజన్న, ఉపాధ్యక్షుడు ఉదయ చందర్, ప్రచార కార్యదర్శి నల్ల రాజిరెడ్డి, కోశాధికారి కందుకూరి మహేష్ చారి, కార్యవర్గ సభ్యులు బొంకూరి వంశీ, కార్యవర్గ సభ్యుడు ఎర్రోల్ల సతీష్,మరియు పోలీస్ సిబ్బంది మల్లేశం, సారంగపాణి, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుప్రియ, దివ్య, లోకిని స్వరూప, తదితరులు పాల్గొన్నారు,

## హజరత్ సయ్యద్ సులేమాన్ షా ఖాద్రి (రహమతుల్లాఅలై) గంధం ఊర్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్. దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ &ప్రముఖ న్యాయ వాది గాజుల ఆంజనేయులు

**భారతీయ వెలుగు న్యూస్. జనవరి. 22 నల్గొండ జిల్లా. దేవరకొండ**

దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన హజరత్ సయ్యద్ సులేమాన్ షా వలి దర్గా – మరియు హజరత్ సయ్యద్ షా ఖాద్రి రహమతుల్లాఅలై గంధం ఊర్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న. దేవరకొండ.బిఆర్ఎస్.నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ అనంతరం ఉర్సు కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మరియు. బి ఆర్ ఎస్.పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు





## భారీ ఎన్కౌంటర్ 15కు చేరిన మృతుల సంఖ్య

**భారతీయ వెలుగు న్యూస్ జనవరి 22 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య**



భారీ ఎన్కౌంటర్15 కు చేరిన మృతుల సంఖ్య ఝూరండ్లోని సింగ్భూం జిల్లాలోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు మవోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి ఇప్పటివరకు 15 మంది మావోయిస్టులు చనిపోయినట్లు తెలుస్తోంది మృతుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు పతిరామ్ మాంజీ ఉన్నట్లు సమాచారం పతిరామ్ మాంజీపై రూ 5 కోట్ల రివార్డు ఉంది.

## రానున్న ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురాలి

ఆమనగల్ పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆమనగల్ పట్టణంపై మళ్లీ తప్పకుండా బీజేపీ జెండా ఎగరాల్సిందేనని స్పష్టమైన పిలుపునిచ్చారు.

పట్టణ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలంటే బీజేపీ విజయం తప్పనిసరిగా మారాల్సిన అవసరం ఉందని తెలిపారు. బూత్ స్థాయి నుంచి కార్యకర్తల వరకు అందరూ సమన్వయంతో పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు.



ఈ సమావేశంలో ముఖ్య నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనాలను భద్రంగా బాధ్యతతో నడపాలి

**భారతీయ వెలుగు న్యూస్ జనవరి 22 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్**

వేములవాడలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఎస్పీ మహేష్ బీ గితే తిప్పపూర్ బస్ స్టాండ్ నుండి కోరుట్ల బస్ స్టాండ్ వరకు స్వయంగా ఆటో నడిపిన విప్

ప్రతి వాహనదారుడు తమ వాహనాన్ని భద్రంగా బాధ్యతతో నడపాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు జాతీయ రహదారి మాసోత్సవాల సడక్ సురక్ష అభియాన్ కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో జిల్లా రవాణా శాఖా ఆద్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఎస్పీ మహేష్ బీ గితే హాజరై ప్రారంభించారు ట్రాఫిక్ సిగ్నల్ రంగులలాగా సిద్దం చేసిన బెలూన్లను శాంతి కపోతాలను ఎగురవేసారు రోడ్డు భద్రతకు



సంబంధించిన స్టికర్లను వాహనాలకు అతికించారు అనంతరం తిప్పాపూర్ బస్ స్టాండ్ కోరుట్ల బస్ స్టాండ్ వరకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా ఆటో నడుపుతూ వెళ్లారు.

## జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శికి పరామర్శ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ జనవరి 22**

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం లో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అలువాల రామకృష్ణ ఇటీవల కాలంలో అనారోగ్యంతో ఉండగా విషయం తెలుసుకున్న నర్సింహులపేట మండల పద్మశాలి సంఘం వారు గురువారం గార్ల గ్రామంలోని వారి ఇంటి వద్ద ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ..ఐక్యతతో ముందుకు సాగాలని సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని సూచించారు.ఆపద సమయంలో ఒకరికి ఒకరు అండగా నిలవాలని కోరారు.ఈ



కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొండబత్తిని జగదీశ్వర్,నర్సింహులపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్,జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు కొండబత్తిని రవికుమార్,బాల్నె శ్రీనివాస్,కూరపాటి శ్రీనివాస్,పెండెం యాదగిరి,వెన్నం వెంకన్న,శ్యామల కుమార్ తదితరులు ఉన్నారు.

## మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా అశోక్ నియామకం

**భారతీయ వెలుగు : లక్షట్టిపేట:జనవరి 22:**

మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ (మా )ఉత్తర తెలంగాణ నూతన అధ్యక్షులుగా లక్షట్టిపేటకు చెందిన న్యాయవాది కూడేల్లి అశోక్ ను నియమిస్తూ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 21న ప్రవీణ్ ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కోర్ట్ కు వచ్చినప్పుడు ఈ నియామకపత్రం అశోక్ కు అందజేశారు.ఈ సందర్భంగా న్యాయవాది అశోక్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ పరిధిలోని మాదిగ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి అదేవిధంగా సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# డ్వాక్రా మహిళ సహకార సంఘాలకు 5.90 కోట్లు ..

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. .



షాద్ నగర్: నియోజకవర్గంలో డ్వాక్రా మహిళల అభ్యున్నతికి కట్టుబడి కృషి చేయడమే ధ్యేయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. గురువారం డ్వాక్రా మహిళా సహకార సంఘాలకు 59 నూతన భవనాల మంజూరును ప్రకటిస్తూ మీడియా సమావేశంలో మాట్లాడారు. రూ. 5.90 కోట్లతో ఏప్రిల్ వరకు ఈ భవనాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.మండలాల వారీగా భవనాలుచౌదరిగుడా మండలం: 22 భవనాలు. ఫరూక్‌నగర్ మండలం: 17 భవనాలు కేశంపేట మండలం: 11 భవనాలు కొందుర్గు మండలం: 9 భవనాలు చౌదరిగుడా, ఫరూక్‌నగర్, కేశంపేట, కొందుర్గు మండలాల్లో త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయాలని స్థానిక నాయకులకు సూచించారు. సంబంధిత శాఖ మంత్రి సీతక్క చొరవలతో ఈ భవనాల మంజూరు సాధ్యమైందని, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గతంలో మరో రూ.2 కోట్లతో భవనాలు మంజూరయ్యాయి. తన రాజీయ కార్యకాలంలో మొత్తం 70 డ్వాక్రా భవనాలు (రూ.8 కోట్లు) మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల ఆర్థిక సాధికారతకు అనేక పథకాలు అమలవుతున్నాయని, బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పి అంచలా అభ్యున్నతి సాధించాలని సూచించారు."కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేన్నయ్య, అగ్గనూరు బస్వం, సర్వర్ పాషా, పురుషోత్తం రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సీతారాం తదితరులు పాల్గొన్నారు....

# రాయికల్‌లో 'నైస్ ఫౌండేషన్న ఉచిత వైద్య శిబిరాలు

- పేదలకు అండగా పద్మనాభ రెడ్డి సేవా కార్యక్రమాలు
- బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ





గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్యం చేరువ చేయాలనే సంకల్పంతో నైస్ ఫౌండేషన్ తన సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ఫౌండేషన్ అధినేత పద్మనాభ రెడ్డి నేతృత్వంలో షాద్ నగర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.
ఈ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం తిమ్మాజిపల్లి తండా. పెద్ద చిల్కమర్రి. గ్రామాలలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాలకు గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా బీపీ మరియు షుగర్ పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిపై తగు సూచనలు చేశారు.
కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేదలకు ఫౌండేషన్ తరపున ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది శిరీష (+ణూ), నందిని, మంజుల తదితరులు పాల్గొని రోగులకు సేవలు అందించారు. వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో, ఇంటి వద్దకే వచ్చి ఉచితంగా సేవలు అందిస్తున్న సిబ్బందిని గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.
నైస్ ఫౌండేషన్ చేపడుతున్న ఈ కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని, ముఖ్యంగా వృద్ధులకు మరియు ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇది ఒక వరం లాంటిదని స్థానికులు కొనియాడారు. మానవత్వంతో ముందుకు వచ్చి ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్న పద్మనాభ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు....

# ఇసుక కోసం ప్రాణాలు తీస్తారా...?

- సామాన్యుల ప్రాణాలతో ఇసుక ర్యాంపుల కోలాటం
- విజయనగరం ఇసుక ర్యాంపులో అన్నీ అక్రమాలే
- నిబంధనలకు విరుద్ధంగా ఇసుక ర్యాంపులు
- ఇసుక అక్రమాలపై ఉద్యమిస్తాం
- ఇసుక ర్యాంపుల్లో అనుమానాస్పద మరణాలు
- జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి
- రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ



మణుగూరులో ఇసుక అక్రమార్కులకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని..నిబంధనలను విరుద్ధంగా ఇసుక ర్యాంపులు నడుస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని రేణుకా అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు.గురువారం రేణుక అక్షర మహిళా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇఫ్టు,బిసి సంఘశీ నాయకులు ఆర్.మధుసూదన్ రెడ్డి,సోమేశ్వర గౌడ్ లతో కలిసి మాట్లాడారు. ఇటీవల మండలశీలోని విజయనగరం ఇసుక ర్యాంపులో జేసిబి డ్రైవర్ మృతి పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని సరోజ అన్నారు.అక్కడి కాంట్రాక్టర్ అక్రమంగా కోట్లాది రూపాయలను దండుకుంటూ..సొసైటీ సభ్యులను మోసం చేస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా సహజంగా ఏర్పడిన వాగులను, వంకలను తనకు అనుకూలంగా మార్చుకుంటున్నప్పటికీ సంబంధిత అధికారులు జాడ లేరన్నారు.ఈ బడా కాంట్రాక్టర్ అక్రమాలు అంతులేకుండా పోతున్నాయని..సంబంధిత శాఖల జిల్లా అధికారులు విజయనగరం ఇసుక ర్యాంపును ప్రధాన రహదారి దగ్గరనుండి గుర్రపేటవాగు మీదుగా ఇసుక డంపింగ్ చేసే వరకు క్షణ్ణంగా తనిఖీలు చేస్తే ఆయన అక్రమాలు అన్నీ బయటపడతాయని సరోజ అన్నారు.అనంతరం మధుసూదన్ రెడ్డి,సోమేశ్వర రావులు మాట్లాడుతూ ఇసుక అక్రమాలను వెలికితీస్తున్న రేణుకా అక్షర మహిళా మండలికి మద్దతుగా ఉంటామని ఇకనుండి భవిష్యత్తులో ఇసుక అక్రమాలపై అందరినీ కలుపుకుని దశాలవారీ ఉద్యమాలు చేస్తామన్నారు.ఇసుక అక్రమాలపై,ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందిన డ్రైవర్ మరణంపై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ,డీఎస్పీ తో పాటు మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు సరోజ తెలిపారు.
ఈ కార్యక్రమం లో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు సీనియర్ నాయకురాలు ఎండీ షబనా, కోరి శ్యామల, మరియు రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం వసంత, సౌజన్య డాకూరి బడిశా పార్వతి, కన్నాపురం శైలజా, తదితరులు పాల్గొన్నారు

# వార్డు కార్యాలయం భవనాన్ని త్వరగా నిర్మించాలి





వార్డు కార్యాలయం భవనాన్ని త్వరగా నిర్మించాలి : అర్హులకు రేషన్ కార్డులను మంజూరు చేయాలి : అధికారులకు పద్మారావు గౌడ్ ఆదేశాలు
సికింద్రాబాద్ : నామాలగుండు ప్రాంతంలో నిర్మిస్తున్న జీ. హెచ్. ఏం. సి. కొత్త వార్డు కార్యాలయం భవన సముదాయాన్ని త్వరగా నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం జీ. హెచ్. ఏం. సి. అధికారులతో కలిసి వార్డు కార్యాలయం నిర్మాణం పనులను పద్మారావు గౌడ్ తనిఖీ చేశారు.రూ.2. కోట్ల ఖర్చుతో చేపడుతున్న ఈ కార్యాలయం నిర్మాణం పనుల్లో జాప్యం తగదని సూచించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు.కార్పొరేటర్ సామల హేమ, బిఆర్ఎస్ సీనియర్ లీడర్ జి.చంద్రశేఖర్, మారిపల్లి రవి, సాహిద్ సద్దాం, రాజేష్, జాంగిర్ భాయ్, అజ్జర్ అలీ, జియా బాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్వర్ణ లత, డీ ఈ మాధవి, అధికారులు పాల్గొన్నారు.కార్డుల పురోగతి
సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో అర్హులైన వారికి త్వరిత గతిన రేషన్ కార్డులు జారీ చేయాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ పౌర సరఫరాల అధికారి చాముండేశ్వరి, అధికారులతో కలిసి పౌర సరఫరాల విభాగం కార్యకలాపాలను సీతాఫలమండీ కార్యాలయంలో సమీక్షంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ పౌర సరఫరాల విభాగం సేవలు ప్రజలకు అందుబాటులో నిలపాలని సూచించారు. తమ కార్యాలయానికి కొత్త భవనశీ ఏర్పాటులో సహకరించాలని అధికారులు కోరారు.

# భారీ వర్షాలతో నీట మునిగిన కారు.. బీమా కంపెనీ పరిహారం చెల్లించాల్సిందే: కమిషన్ తీర్పు



హైదరాబాద్: ఇన్సూరెన్స్ సంస్థపై నమోదైన కేసులో రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ గురువారం కీలక తీర్పు వెలువరించింది. భారీ వర్షాల వల్ల టాటా నెక్సాన్ ఈవీ కారు బ్యాటరీ దెబ్బతిన్న ఘటనలో బీమా క్లెయిమ్ తిరస్కరించడం సేవాలోపమేనని, బ్యాటరీ రిప్లేస్‌మెంట్ ఖర్చు రూ.7.07లక్షలతో పాటు ఇతర మొత్తాలు చెల్లించాలని ఇన్సూరెన్స్ కంపెనీని ఆదేశించింది.
దిల్‌సుఖ్‌నగర్‌లోని సీబీఎస్ ఏజెన్సీస్ (పార్టనర్‌షిప్ ఫర్మ్) ఈవీ నెక్సాన్ ఎక్స్‌జెడ్ ప్లస్ డార్క్ ఎడిషన్ ఎలక్ట్రిక్ కారును 2022 ఫిబ్రవరి 10 నుంచి వాడుతోంది. ఈ కారుకు ఏప్రిల్ 2023లో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రైవేట్ కార్ స్టాండ్‌లోన్ ఓన్ డ్యామేజ్ పాలసీ తీసుకున్నారు. ఇన్సూరెన్స్ మొత్తం రూ.13.84 లక్షలు. ఏప్రిల్ చివరి వారంలో భారీ వర్షాల వల్ల ఇంటి వద్ద పార్కింగ్‌లో ఉన్న కారు నీట మునిగి దెబ్బతినడంతో మే 4, 2023న తేజస్వీ ఆటోమొబైల్స్ అధీకృత సర్వీస్ సెంటర్‌కు తీసుకెళ్లారు. ఏబీఎస్ కంట్రోలర్ రిప్లేస్‌మెంట్‌కు రూ.20వేలు, బ్యాటరీ ప్యాక్‌లో నీరు లోపలికి వెళ్లడంతో మొత్తం బ్యాటరీ మార్చడానికి రూ.7,07,589.75 ఖర్చవుతుందని ఎస్టిమేషన్ ఇచ్చారు. ఇన్సూరెన్స్ కంపెనీకి క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకున్నా సర్వేయర్ సరిగా అసెస్‌మెంట్ చేయకుండా 'డ్యామేజ్‌లు యాక్సిడెంట్ కారణాలతో సరిపోలడం లేదు' అని జులై 31, 2023న క్లెయిమ్‌ను తిరస్కరించారు. ఫిర్యాది.. ఐఆర్‌డీఏ గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయించినా లాభం లేకపోయింది. సీబీఎస్ ఏజెన్సీస్ మేనేజింగ్ పార్టనర్ సంతోష్ దయానంద్ 2023 డిసెంబర్ 28న రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. బ్యాటరీ, ఏబీఎస్, పార్కింగ్ ఛార్జీలు, హైర్ కారు ఖర్చులు, వ్యాపార నష్టం, మానసిక ఇబ్బందిని పరిగణనలోకి తీసుకుని రూ.17లక్షలకు పైగా పరిహారం ఇచ్చేలా ఆదేశించాలని కోరారు. విచారించిన కమిషన్.. బీమా కంపెనీ పాలసీ నిబంధనల్లో వరద నీటితో నష్టానికి మినహాయింపు లేదంటూ సర్వేయర్ సరిగా అసెస్‌మెంట్ చేయకుండా నేరుగా తిరస్కరించడం సేవాలోపమేనని స్పష్టంచేసింది. పార్కింగ్ ఛార్జీలు, అద్దె కారు ఖర్చులు, వ్యాపార నష్టం వంటివి డైరీ ఎంట్రీల మీద మాత్రమే ఆధారపడి ఉండటంతో ఆధారాలు సరిగా లేవని తోసిపుచ్చుతూ తీర్పు వెలువరించింది. బ్యాటరీ ఖర్చు రూ.7,07,589.75కి 9 శాతం వడ్డీ (కేసు ఫైల్ అయిన రోజు నుంచి తీర్పు అమలు వరకు) చెల్లించడంతో పాటు సర్వీస్ ఛార్జీలు రూ.20వేలు, మానసిక వేదనకు పరిహారంగా రూ.50వేలు, 45 రోజుల్లో చెల్లించాలని బీమా సంస్థను ఆదేశించింది.

# కొత్త క్షభను తెచ్చిన ఎమ్మెల్యే

- భారీ లైట్లు, ఉపాధ్యాయులకు క్వార్టర్స్ ప్రారంభం
- అదనపు తరగతి గదులపై ప్రత్యేక దృష్టి





దమ్మపేట మండలం అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు అన్యంత కారణాలవల్ల ఇబ్బంది పడుతున్న గిరిజన విద్యార్థులు సమస్యలను పరిగణంలోకి తీసుకుని ఇటీవలే పాఠశాల ప్రాంగణంలో పూర్తి చేసిన ఆల్మోస్ట్ లైట్లను గురువారం స్థానిక అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఉపాధ్యాయుల సమక్షంలో ప్రారంభించారు,
ఓ మాధురి నిర్మానిషంగా ఉన్న ప్రాంతంలో ఒక్కసారిగా స్పష్టమైన వెలుగు కాంతులు రావడంతో ఉపాధ్యాయులతోపాటు, విద్యార్థుల సైతం హర్షం వ్యక్తం చేశారు,
అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల కోసం అదనపు తరగతి గదులు ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ,
ఐటీడీఏ నిధులు విభిన్నం చేసి పాఠశాలలోని మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తానని తెలిపారు, విద్యార్థులకు సౌకర్యవంతంగా అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజను కూడా చేస్తున్నానని తెలిపారు,
అదేవిధంగా ఉపాధ్యాయులకు ప్రత్యేక కోటర్ల నిర్మాణం చేపట్టామని, గిరిజన ఆదివాసి విద్యార్థులకు నిరంతరం విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్య పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించరాదని, ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులను ఆకాంక్షంచారు,
అదేవిధంగా ప్రస్తుత మాసంలో చలి తీవ్రంగా ఉండటంతో ఆశ్రమ పాఠశాలలో విద్యాభ్యాసం అందుకుంటున్న ప్రతి ఒక్క విద్యార్థినిలకు ఒక్కొక్క చలి కోటును అందజేశారు,
ఆనందంలో ఉపాధ్యాయులు
ఎంతో కీలకమైన పరిస్థితుల్లో అంకంపాలెం ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయిని నాగమణి, అలాగే ఉపాధ్యాయుల బృందం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,
త్వరగాతిన అత్యుత్తమైన విద్యుత్ దీపాలను ప్రారంభించి, ఓవైపు ఉపాధ్యాయులకు క్వార్టర్లు, విద్యార్థులకు అదనపు తరగతు గదులు పనులు ప్రారంభించడంతో ఉపాధ్యాయుల ఆనందానికి అంతులేని రీతిలో స్పష్టమవుతుంది,

## హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

తరగతి గదిలో సమయపాలన పాటిస్తున్న ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపి, హాస్టల్లో ఉన్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడానికి ప్రత్యేక పాత్ర వహించిన ఉపాధ్యాయులకు విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు, క్రమశిక్షణ కు, ఆటపాటల్లోనూ శ్రద్ధ తీసుకుంటున్న, ఉపాధ్యాయుని నాగమణికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,
అదనపు తరగదు గదులు, ఉపాధ్యాయుల క్వార్టర్స్, హైమాస్ట్ లైట్లు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే తో పాటు పలువురు నాయకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటా సంఘ సేవకులు దుబాసి, భాస్కర్, గోపి

దౌల్తాబాద్ మండల పరిదిలోని చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన పసల చంద్రమ్మ



ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు, ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘసేవకులు దుబాసి భాస్కర్, గోపి వారి కుటుంబాన్ని పరిమాసించి, 50 కిలోల బియ్యం 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్నివేళలా ఆదుకుంటామని అన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పసి నర్సింలు, వెంగళ స్వామి, వేమ కనకరాజు, పసుల కనకరాజు, దుబాసి నవీన్, వేమ రవి వేమ రామచంద్రం పసుల శంకర్ కుమార్, నాగరాజ్, పసుల గోపి, స్వామి, రవీందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆశల వలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. రూ.2.14 కోట్లు పోగొట్టుకుని గిలగిల

హైదరాబాద్: మహిళ ప్రొఫైల్ ఫొటోతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.2.14 కోట్లు కొట్టేశారు. సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసుల కథనం ప్రకారం.. టీఎన్‌జీవో కాలనీకి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ (44)కు గతేడాది డిసెంబరులో సామాజిక మాధ్యమాల ద్వారా ఓ మహిళ పరిచయమైంది. రోజూ మాట్లాడుకునే వారు. ఈ క్రమంలో తాను స్టాక్ ట్రేడింగ్ ద్వారా బాగా లాభాలు సంపాదిస్తున్నట్లు ఆ మహిళ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు చెప్పింది. అనంతరం మాయమాటలు చెప్పి, తనతో ఓ యాప్ డౌన్‌లోడ్ చేయించి రిజిస్ట్రేషన్ చేయించింది. గతేడాది డిసెంబరు 12న తొలిసారి రూ.31.5 లక్షలు పెట్టుబడి పెట్టగా.. లాభాలు వచ్చాయి. మరిన్ని పెట్టుబడులు పెడితే లాభాలు ఎక్కువగా వస్తాయని చెప్పగా.. రెండోసారి రూ.42.27 లక్షలు బదిలీ చేశాడు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131